# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

శనివారం - 27 - సెప్టెంబర్ - 2026 : పేజీలు 16


## ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదువుకోవాలి

ఎంపి అంబికా లక్ష్మీనారాయణ





**అనంతపురం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదువుకోవాలని, నేటి సమాజానికి మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికాలక్ష్మీనారాయణవిద్యార్థినీ విద్యార్థులకు సూచించాడు. అనంతపురం పట్టణంలోని శ్రీవాణి డిగ్రీ పీజీ కళాశాలలో కళాశాల యాజమాన్యం మిగతా 2లో

### అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది...

# తిరగ రాస్తున్నది తెలుగుదేశమే

➲ రాయదుర్గంలో రూ.46 కోట్లతో రైల్వే వంతెన పనులు ప్రారంభం



**రాయదుర్గం సెప్టెంబర్ 26 మనంన్యూస్:** అభివృద్ధిచరిత్రలో మరో కీలక మైలురాయిని అధిగమించబోతున్నామని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది తెలుగుదేశం పార్టీనేనని, నేడు అదే చరిత్రను తిరగరాస్తున్నది తామేనని ఆయన స్పష్టం చేశారు. రాయదుర్గం పట్టణంలో రూ.46 కోట్ల వ్యయంతో నూతన రైల్వే వంతెన నిర్మాణం పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే రాయదుర్గం నియోజకవర్గ అభివృద్ధికి బలమైన పునాది పడిందన్నారు. ప్రధాన రహదారి విస్తరణతో రాయదుర్గం పట్టణ ప్రగతికి శ్రీకారం చుట్టడంతో పాటు, రెండు రైల్వే వంతెనల నిర్మాణానికి అప్పట్లోనే చర్యలు చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలో ఇతర నియోజకవర్గాలతో పోలిస్తే రాయదుర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికంగా నిధులు కేటాయించడంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. వాటిలో కొన్ని పనులు అప్పట్లోనే పూర్తికాగా, మరికొన్ని వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్ధంతరంగా నిలిచిపోయాయని ఆరోపించారు. ముఖ్యంగా అనంతపురం-రాయదుర్గం రహదారి మధ్య నిలిచిపోయిన రైల్వే వంతెన నిర్మాణాన్ని మిగతా 2లో





### ఎంపీ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన

# ఎన్టీఆర్ విశ్రాంతి భవనం ప్రారంభం

✦ ప్రజా అవసరాలకు ఎంపి నిధులు ✦ అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం సెప్టెంబర్26 మనంబ్యూరో :** అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాల ప్రాంగణంలో ఎంపీ నిధులతో సుమారు రూ.75 లక్షల ఎంపీ లాడ్ నిధులతో నూతనంగా నిర్మించిన ఎన్టీఆర్ విశ్రాంతి భవనాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్యాశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌తో కలిసి శనివారం ప్రారంభించారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. ప్రజలకు మెరుగైనవైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రిలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఓపీ విభాగానికి ప్రతిరోజూ 3,000 మందికి పైగా రోగులు వస్తున్నారు. అలాగే సుమారు 1,200 మంది ఇన్‌పేషెంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. అయితే ప్రస్తుతం ఆసుపత్రిలో 689 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందువల్ల పడకల సంఖ్యను పెంచి, ఆసుపత్రి మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సిందిగా మంత్రిని కోరారు. అలాగే క్రిటికల్ కేర్ ( సిఎల్‌సి) ట్రామా కేర్ విభాగాలను మరింత అభివృద్ధి చేస్తే జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని మిగతా 2లో






# రైతులకు కొరత లేకుండా ట్రాన్స్ఫార్మర్లు

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- రామగిరి, కనగానపల్లి, చెన్నేకొత్తపల్లి మండలాలకు 70 ట్రాన్స్ఫార్మర్లు మంజూరు
- ఎన్.ఎస్ గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో ట్రాన్స్ఫార్మర్ల పంపిణీ
- ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీలో రాజకీయాలకు తావు లేదన్న ఎమ్మెల్యే సునీత
- డిసెంబర్ నెలలోపు 300 ట్రాన్స్ ఫార్మర్లు ఇస్తాం..
- సీజీఎం సంపత్ కుమార్
- ఆర్‌బికేలో 80% సబ్సిడీతో ఉలవల పంపిణీ



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులుపాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి మిగతా 2లో



రైతులకు అవసరం మేర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో శనివారం విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేశారు. మొత్తం 25 మంది రైతులకు ఈ ట్రాన్స్ ఫార్మర్లు అందాయి. రామగిరి మండల రైతులకు 20 ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామని, ఒకటి రెండు రోజుల్లో కనగానపల్లి మండల రైతులకు కూడా 25 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తారని తెలిపారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

- రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- ప్రజల సమస్యలపై పోలీసులు చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, వ్యవహరించాలి
- జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అనంతపురం, సెప్టెంబర్ 26 మనం బ్యూరో :** శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు శాసనసభవ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. శనివారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ నందు నిర్వహించిన పాసింగ్ అవుట్ పెరేడ్" ఎసిటిపిసి , ఎస్ (సివిల్ ) బ్యాచ్ 2025-26 మిగతా 2లో



## ఎంపీ నిధులు రూ.75 లక్షలతో నిర్మించిన ఎన్టీఆర్ విశ్రాంతి భవనం ప్రారంభం

ఎంపీ అంబికా తెలిపారు. జిల్లాలో బోన్ మ్యారో కేసులకు చికిత్స అందిస్తున్నందుకు, అలాగే మదర్ మిల్క్ బ్యాంకను ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్నందుకు ఆసుపత్రి సిబ్బందికి ఎంపి. అంబిక ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో విశ్రాంతిభవనానికి ఫర్నిచర్ ని మరియు దయాగ్నస్టిక్ సెంటర్స్‌రెండు టీవీలనుఅందించినందుకుప్రైవేట్‌హాస్పిటల్ యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ , ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.మల్లేశ్వరి ,ఆర్ఎంఓలు డా.సుధారాణి, డా. హేమలత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. విజయశ్రీ, డీఎంహెచ్ఓ డా. వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు , రత్నమయ్య , క్యాటరింగ్ రమణ, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.











## రైతులకు కొరత లేకుండా ట్రాన్స్ఫార్మర్లు

నుంచి ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ మన అనంతపురం జిల్లా వాసి కావడం సంతోషకరమని, జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న ఆయన ఎప్పుడు అడిగినా ట్రాన్సార్మర్ల మంజూరుపై సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ప్రస్తుతం 300 ట్రాన్సార్మర్లు అవసరమని, అలాగే వేపకుంట, ఆలమూరు, దాదులూరు, న్యామద్దల వంటి ప్రాంతాలలో నాలుగు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీజీఎంను కోరారు. కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ స్తంభాలు నాటినప్పటికీ లైనింగ్ పనులు సరిగా జరగడం లేదన్నారు. దీనిపై విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ స్పందిస్తూ.. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు రాబోయే డిసెంబర్ నెలలోపు నియోజకవర్గానికి 300 విద్యుత్ ట్రాన్సార్మర్లను అందజేస్తామని హామీ ఇచ్చారు. 80 శాతం సబ్సిడీతో ఉలవల పంపిణీ... చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం రైతు భరోసా కేంద్రంలో రైతులకు ఎమ్మెల్యే సునీతమ్మ 80 శాతం సబ్సిడీతో ఉలవలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టిడిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు. మండలంలోని 10 రైతు భరోసా కేంద్రాల ద్వారా మొత్తం 150 క్వింటాళ్ల సబ్సిడీ ఉలవలను రైతులకు అందజేశారు. ఒక్కొక్క రైతుకు 10 కేజీల చొప్పున ఈ పంపిణీ జరిగింది. 10 కేజీల ఉలవల అసలు ధర 740 రూపాయలు కాగా, ప్రభుత్వం 592 రూపాయలను సబ్సిడీగా భరిస్తోంది. దీంతో రైతులు కేవలం 148 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ విత్తనాలను పొందుతున్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీతమ్మ సూచించారు.

## అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది...తిరగ రాస్తున్నది తెలుగుదేశమే : ఎమ్మెల్యే కాలవ

పూర్తి చేయడానికి అధికారులు రూ.46 కోట్ల నిధులు అవసరమని అంచనాలు రూపొందించారన్నారు. తరువాత ఆ నిధులను ఎలా సమకూర్చాలన్నది సమస్యగా మారిందన్నారు. రైల్వే వంతెన నిర్మాణాన్ని పూర్తి చేయాలని జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అధికారులను కోరామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిని కలిసి ప్రజలు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్న ఈ పెండింగ్ పనిని పూర్తి చేయాలని విజ్ఞప్తి చేసినట్లు వివరించారు. రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బి.సి. జనార్దన్ రెడ్డి ఈ అంశంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారన్నారు. సీఎం. చంద్రబాబు కూడా ఈ పనికి అత్యంత ప్రాధాన్య తనిస్తూ, తప్పనిసరిగా పూర్తి చేయాలని జాతీయ రహదారుల విభాగానికి సిఫార్సు చేశారని చెప్పారు. దీంతో జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ రైల్వే వంతెన నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరు చేసిందన్నారు. అధికారులు టెండర్ ప్రక్రియను పూర్తి చేసి కాంట్రాక్టు సంస్థకు పనులు అప్పగించడంతో రైల్వే వంతెన పనులు ఈరోజు ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే తెలిపారు. ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి పనిని తిరిగి ప్రారంభించడం తనకు గర్వకారణంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఆశీస్సులు, మంత్రులు, ఉన్నతాధికారుల సహకారంతోనే రైల్వే వంతెన పనులను తిరిగి ప్రారంభించగలిగామని పేర్కొన్నారు. చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిచిపోయిన అభివృద్ధి పనులను పునఃప్రారంభించి, వాటిని వేగవంతం చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధిలో చరిత్ర సృష్టించింది నేడు ఆ చరిత్రను తిరగరాస్తున్నది తెలుగుదేశం పార్టీయేనని ఎమ్మెల్యే కాలవ స్పష్టం చేశారు. రైల్వే వంతెన నిర్మాణ పనులను ఏడాదిలోపు పూర్తి చేయాలని ప్రభుత్వం గడువు విధించిందని, అత్యంత ముఖ్యమైనదిగా భావించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సంబంధిత ద్వారకామాయి కన్‌స్ట్రక్షన్స్ సంస్థకు ఎమ్మెల్యే సూచించారు. రహదారి పనులన్నీ పూర్తయితే రాయదుర్గం పట్టణం మరింత అందంగా, ఆకర్షణీయంగా కనిపిస్తుందన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు పాలనతో అభివృద్ధి వికసించి, రాయదుర్గం నియోజకవర్గంలో పనులు పరుగులు పెడుతున్నాయని పేర్కొన్నారు. రాయదుర్గం అభివృద్ధికి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తూ ఆశీర్వదిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి రాయదుర్గం పట్టణ ప్రజల తరపున ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి,మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డి, పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం, మాజీ చేనేత డైరెక్టర్ టశీకశాల హనుమంతు, సెంట్రల్ స్టోర్ అధ్యక్షుడు పూజారి శివ, జిల్లా అధికార ప్రతినిధి పసుపులేటి నాగరాజు, కడ్డీపుడు మహబూబ్ బాషా, గాజుల వెంకటేశులు, బండి భారతి, ప్రశాంతి, సంపత్ కుమారి, విజయ్ కుమార్,యాలపుల వెంకటేశులు, బుదురు తిప్పేస్వామి, కెడిమి తిప్పేస్వామి, డబ్బిడి శివ,బంగి శంకర్, ఆనంద్, మలికార్జున,ధనర్జున, గుద్దిటి లోకేష్, నాయకుల తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర కీలకం

కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ పోలీస్ బాధ్యతలు చేపట్టే అభ్యర్థులు ఇప్పటివరకు విద్యావంతులుగా ఉండి నేటి నుంచి పోలీస్ సేవల్లోకి రావడం అభినందనీయమన్నారు. ఖాకీ యూనిఫార్మ్ అధికారంతో పాటు బాధ్యతను ఇచ్చిందని శిక్షణార్థులందరూ తమ విధులను బాధ్యతగా నిర్వర్తించాలన్నారు.పోలీసు బాస్ ఎవరు అంటే రోడ్డు మీద విధులు నిర్వహించే పోలీసు అని ప్రతిసారి గర్వంగా చెబుతుంటానన్నారు. రోడ్డు మీద కనిపించే ప్రభుత్వ ప్రతినిధులు మీరేనని మీ ప్రవర్తన ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందన్నారు.అన్ని ఉద్యోగాలకు వేళలు ఉంటాయని పోలీసులకు నిరంతరం బాధ్యత మాత్రమే ఉంటుందన్నారు.ప్రమాదాలకు ఎదురు వెళ్లి విధులు నిర్వహించేవారు పోలీసులు... పోలీసులు రక్షణ కల్పిస్తూ కాపలా కాస్తున్నారు కాబట్టే మనం పండుగలు చేసుకుంటూ హాయిగా నిద్రపోతున్నామన్నారు. ఎంతోమంది పోలీసులు త్యాగాలు చేయడం వల్ల నేడు సమాజం ప్రశాంతంగా ఉందన్నారు. పోలీసులను చూసి రౌడీలు భయపడాలని ప్రజలు ప్రతి యూనిఫార్మ్ వెనుక ఓ మంచి పోలీసు ఉన్నాడన్నది గుర్తించే విధంగా పోలీసులు సమాజానికి బాధ్యతగా సేవ చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో టెక్నాలజీ పెరిగిపో




తుందని ప్రతి ఒక్కరు టెక్నాలజీని సద్వినియోగం చేసుకొని నేరస్తులు మిమ్మల్ని చూసి భయపడేలా పనిచేయాలన్నారు. పోలీస్ లు నిరంతరం అప్డేట్ అవుతూ మానవత్వంతో బాధ్యతతో పనిచేసి మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకురావడానికి కష్టపడిన తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. యూనిఫార్మ్ ఓ నమ్మకం, బాధ్యత ను కల్పిస్తుంది బాధితులకు నమ్మకం కల్పించే విధంగా మన ప్రాంతానికి రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలన్నారు.రాష్ట్రంలో అతి పెద్ద బ్యాచ్ అనంతపురం నుంచి పాసింగ్ ఔట్ జరగడం తమకెంతో గర్వంగా ఉందన్నారు. శిక్షణార్థులందరూ ఇకనుంచి తమదైన శైలిలో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల మన్ననలు పొందాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ తొమ్మిది నెలల పాటు శిక్షణను పూర్తి చేసుకుని విధుల్లోకి ప్రవేశిస్తున్న పోలీసులకు అభినందనలు తెలిపారు. నేటి నుంచి శిక్షణార్థులకు బాధ్యతలు ఉంటాయని ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలన్నారు. పోలీసులుగా ఎంపికైన వారందరూ క్రమశిక్షణతో ఉన్నతాధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ మీకు మీ కుటుంబానికి సమాజానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రజలు పోలీసుల నుంచి న్యాయం, భద్రత, మంచి సేవలను ఆశిస్తారని వారి ఆశయాలకు అనుగుణంగా మీరు పని చేయాలన్నారు. సమాజంలో జరుగుతున్న అన్ని వర్గాల ప్రజల సమస్యలపై చట్టబద్ధంగా, నిష్పక్షపాతంగా, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేస్తూ ప్రజలకు న్యాయం అందించే విధంగా విధులు నిర్వహించాలని, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు ఉన్న అంచనాలను దృష్టిలో ఉంచుకుని అంకితభావంతో పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఇండోర్, అవుట్ డోర్ శిక్షణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పోలీసులకు మెమెంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జగదీష్ ,పిటిసి ప్రిన్సిపల్ సుప్రజ, ట్రైనింగ్ ఆర్ఐలు, ట్రైనింగ్ ఆర్ఎస్ఐలు, ఇన్స్పెక్టర్లు, ఇతర అధికారులు, వీఐపీలు, పోలీసు అధికారులు మరియు సిబ్బంది, శిక్షణార్థుల కుటుంబ సభ్యులు, అసోసియేషన్ ప్రెసిడెంట్ తలారి పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదువుకోవాలి



శనివారం " యువత భవితకు భరోసా" కార్యక్రమం నిర్వహించింది ఈ కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందని,యువత భవిష్యత్తుకు భరోసా కల్పించేలా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న విద్యా, ఉపాధి,నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను వివరించాడు . ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా రంగంలో తీసుకొస్తున్న సంస్కరణలు, విద్యార్థులకు మెరుగైన అవకాశాలు కల్పించేందుకు చేస్తున్న కృషిని వివరించారు.శ్రీ వాణి కళాశాల ఫౌండర్ డాక్టర్ నారాయణమ్మ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్యతో పాటు ఉచిత బస్సు సౌకర్యం, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, క్రీడలు వంటి అనేక వసతులు కల్పిస్తూ విద్యార్థుల అభ్యున్నతికి చేస్తున్న సేవలను అభినందించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వనజమ్మ , కోఆర్డినేటర్ సుధీర్ రెడ్డి, అధ్యాపకులు, సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.ప్రతివిద్యార్థి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చేలా కష్టపడి చదువుకోవాలి. నేటి సమా





జానికి, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అలవర్చుకోవాలి. ఐఏఎస్, ఐపీఎస్‌వంటిఉన్నత స్థాయి ఉద్యోగాలను లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు మంచి విద్యతో పాటు చక్కగా మాట్లాడటం, క్రమశిక్షణతో వ్యవహరించడం, మన సంస్కృతి మరియు సంప్రదాయాలను గౌరవించడం వంటి విలువలనుకూడా అలవర్చుకోవాలన్నారు. ఆత్మ విశ్వాసంతో స్వయం ప్రకాశంగా ఎదిగి, సమాజానికి మరియు దేశానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుకోవాలని,యువత భవిష్యత్తే దేశ భవిష్యత్తు. వారి కలలకు, లక్ష్యాలకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందన్నారు.

# ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న ఎంపి అంబిక





**అనంతపురం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా శనివారం భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టారు ఇందులో భాగంగా భారతీయ జనతా పార్టీ యువమోర్చా ఆధ్వర్యంలో అనంతపురం నగరం నందు క్లాక్ టవర్ దగ్గర బ్లడ్ డొనేషన్ క్యాంపు నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమానికి అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికాలక్ష్మీనారాయణముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 25 ఏళ్లుగా ప్రజాసేవచేస్తూ భారతదేశాన్ని వికసిత్ భారత్-2047 వైపు నడిపిస్తూ , ప్రపంచ నాయకుడిగా గుర్తింపు పొంది మన భారత ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు సందర్భంగా, భారతీయ జనతా పార్టీ యువ మోర్చా ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని, నరేంద్ర మోడీ గారు తన పాలనను ప్రపంచ దేశాలు హర్షించే విధంగా దేశాన్ని పాలిస్తున్నారని, ఇతర దేశాలు మన దేశ పాలనను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్తున్నాయని ఇది మన భారతదేశానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్య క్షుడు కొనపండ్ల రాజేష్,బిజెపిరాష్ట్రకార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాసులు , బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి , బిజెపి రాష్ట్ర సెల్స్ కన్వీనర్ కన్నంపల్లి చిరంజీవి రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటేశ్వర్ రెడ్డి సీనియర్ నాయకులుఓలేటిరత్నమయ్య,రాష్ట్ర కార్య వర్గ సభ్యులు కిరణ్ కుమార్ గౌడ్ , జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ రెడ్డి,ఆంజనేయులు ,జిల్లా ఉపాధ్యక్షులుఈశ్వర్ ప్రసాద్,నాగరాజు,జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శివతేజేశ్వర్ రెడ్డి , జిల్లా ఓబిసి మోర్చాఅధ్యక్షులునాగేంద్రకుమార్ పాల్గొన్నారు.

# మాల్యంలో ఉపాధి హామీ పనులపై గ్రామసభ



**కణేకల్ సెప్టెంబరు 26 మనంన్యూస్ :** మండలంలోని మాల్యం గ్రామంలో ఉపాధి హామీ పథకానికి సంబంధించిన గ్రామసభను శుక్రవారం గ్రామ సచివాలయంలో నిర్వహించారు. గ్రామంలో చేపట్టాల్సిన ఉపాధి హామీ పనులు, కూలీలకు కల్పించాల్సినఉపాధిఅవకాశాలు, గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులపై గ్రామసభలో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా పనులను గుర్తించి, అర్హులైన కూలీలకు ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో చేపట్టే పనుల్లో పారదర్శకత పాటించా లని, పనుల ఎంపికలో ప్రజల అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలని పేర్కొన్నారు.గ్రామసభలో ఉపాధి హామీ పథకం అధికారులు ఎస్ఆర్‌పీ మణికంఠ, ఏపీఓ సుధాకర్, డీఆర్‌పీ లక్ష్మీదేవి పాల్గొని పథకానికి సంబంధించిన వివరాలను గ్రామస్థులకు వివరించారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన పనులపై ప్రజల నుంచి సూచనలు, అభిప్రాయాలను స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మాల్యం గ్రామానికి చెందిన తెలుగుదేశం, జనసేన, భారతీయ జనతా పార్టీ నాయకులు శరభనాగౌడ్, మహేష్‌గౌడ్, అశోక్‌కుమార్, విజయ్‌కుమార్, వన్నూరుస్వామి, గురుస్వామి తదితరులు పాల్గొని ఆ గ్రామంలో ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేసి కూలీలకు నిరంతరం ఉపాధి కల్పించాలని వారు కోరారు.

# రాయదుర్గం పోలింగ్ కేంద్రాలపై 10 సూచనలు

■ ప్రజలకు అందుబాటులో ఉండేలా ఎన్నికల ఏర్పాట్లు చేయాలి ■ ఆమ్ ఆద్మీ పార్టీ



**రాయదుర్గం, సెప్టెంబరు 26 మనంన్యూస్ :** పురపాలక సంఘం పరిధిలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల ఏర్పాటులో ప్రజల సౌకర్యం, పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా కన్వీనర్ డాక్టర్ బి. వెంకటరమణ బాబు కోరారు. ఈ మేరకు శనివారం మున్సిపల్ కమిషనర్, సహాయ ఎన్నికల అధికారికి పార్టీ తరఫున పది ముఖ్యమైన సూచనలను అందజేశారు.ప్రతివార్డులోని ఓటర్లకు పోలింగ్ కేంద్రాలు వీలైనంత దగ్గరగా, గరిష్టంగా ఒక కిలోమీటరు పరిధిలో ఉండేలా చూడాలని సూచించారు. వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాలను నేల అంతస్తులోనే ఏర్పాటు చేసి, ర్యాంపులు, చక్రాల కుర్చీలు, నీడ వంటి సౌకర్యాలు కల్పించాలన్నారు.గత ఎన్నికల్లో ఘర్షణలు, ఉద్రిక్తతలు చోటుచేసుకున్న ప్రాంతాల్లోని సమస్యాత్మక కేంద్రాలను గుర్తించి పటిష్ట భద్రత కల్పించడంతో పాటు, అవసరమైన చోట దృశ్య పర్యవేక్షణ, ప్రత్యక్ష ప్రసార ఏర్పాట్లు చేయాలని కోరారు. గతంలోఉన్న పోలింగ్ కేంద్రాలను మార్చినట్లయితే కారణాలను స్పష్టంగా తెలియజేసి, కొత్త కేంద్రాల వివరాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేయాలన్నారు.ఒక్కో పోలింగ్ కేంద్రంలో ఓటర్ల సంఖ్య అధికం కాకుండా సుమారు వెయ్యి నుంచి 1,200 మందిలోపు ఉండేలా విభజన చేపట్టాలని సూచించారు. ప్రతి కేంద్రంలో తాగునీరు, పురుషులు, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యం ఉండేలా ముందుగానే చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రజా రవాణా, రహదారి సౌకర్యం ఉన్న ప్రభుత్వ భవనాలు, పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రధాన రహదారులు, రైల్వే మార్గాలు, వాగులు వంటి సహజ సరిహద్దులను దాటి ఓటర్లను పోలింగ్ కేంద్రాలకు కేటాయించకుండా చూడాలని కోరారు. ఒకే కుటుంబంలోని ఓటర్లందరూ సాధ్యమైనంత వరకు ఒకే పోలింగ్ కేంద్రపరిధిలోఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రాజకీయ పార్టీల కార్యాలయాలకు సమీపంలోని లేదా రాజకీయ ప్రభావం ఉన్న ప్రైవేటు భవనాలను పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేయకుండా ప్రభుత్వ భవనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాను మున్సిపల్ కార్యాలయంతో పాటు ప్రతి వార్డు సచివాలయంలో, ప్రజలకు కనిపించే ప్రదేశాల్లోప్రదర్శించి, ప్రజల నుంచి అభ్యంతరాలు, సూచనలు స్వీకరించేందుకు మరింత సమయం ఇవ్వాలని డాక్టర్ వెంకటరమణ బాబు కోరారు.

# మున్సిపాలిటీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



**రాయదుర్గం, సెప్టెంబరు 26 మనంన్యూస్ :** స్థానిక పురపాలక సంఘం చైర్‌పర్సన్, వార్డు సభ్యుల రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా ఓటర్ల గుర్తింపుతో రూపొందించిన ముసాయిదా జాబితాలను శనివారం ప్రచురించినట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు. పురపాలక సంఘంలోని మొత్తం 40 వార్డులకు సంబంధించి ఇంటింటి సర్వే ద్వారా గుర్తించిన ఓటర్ల వివరాలను జాబితాలో పొందుపరిచినట్లు పేర్కొన్నారు.ఈ ముసాయిదా జాబితాల ప్రతులను మున్సిపల్ కమిషనర్ కార్యాలయం, కళ్యాణదుర్గం రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయం, రాయదుర్గం తహసీల్దార్ కార్యాలయం, సంబంధిత వార్డు కార్యాలయాల్లో కార్యాలయ వేళల్లో పరిశీలనకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.జాబితాలో తమ పేరు లేదా ఇతర ఓటరు పేరు ఎస్సీ, ఎస్టీ, బీసీ లేదా మహిళా ఓటరుగా సరిగా గుర్తించలేదని భావించే వారు ఫారం-2ద్వారాహక్కుదావా దాఖలు చేయవచ్చన్నారు. అనర్హమైన గుర్తింపుపై అభ్యంతరం ఉన్నవారు ఫారం-3 ద్వారా తగిన ఆధారాలతో అభ్యంతరం సమర్పించవచ్చని తెలిపారు. హక్కు దావాలు, అభ్యంతరాలను సెప్టెంబరు 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. గడువు అనంతరం అందిన లేదా సరైన ఆధారాలు లేని దరఖాస్తులను పరిశీలన లేకుండానే తిరస్కరిస్తామనిస్పష్టంచేశారు.ప్రజలు, రాజకీయ పార్టీలు, సంబంధిత ప్రజాప్రతినిధులు నిర్ణీత గడువులో తమ అభ్యంతరాలు, హక్కుదావాలను సమర్పించి ఎన్నికల ప్రక్రియకు సహకరించాలని కోరారు.

# ప్రభుత్వం 80శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్న ఉలవలను రైతులు సద్వినియోగం చేసుకోండి

– మడకశిర ఏఓ వడ్డే తిమ్మప్ప



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** ప్రస్తుతం నెలకున్న పరిస్థితుల కారణంగా ప్రత్నామయ పంట సాగుకు 80 శాతం రాయితితో పంపిణీ చేస్తున్న ఉలువలను రైతులు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మడకశిర మండలం వ్యవసాయ శాఖ అధికారి వడ్డే తిమ్మప్ప తెలిపారు. మడకశిర పట్టణంలోని రైతుసేవా కేంద్రంలోశనివారం రైతులకుఉలవలను పంపిణీ చేసారు. ఈ సందర్బంగా ఏఓ మాట్లాడుతూ ఉలవలు కావలసిన రైతులు స్థానిక రైతు సేవ కేంద్రం పరిధిలో 1బి లేదా పట్టదారు పాస్ బుక్ , ఆధార్, మొబైల్ నెంబర్ తీసుకెళ్లి నమోదు చేసుకోవాల్సిందిగా ఏఓ తిమ్మప్ప తెలిపారు.

# మడకశిరలో 41 మందికి అంగన్వాడీ సహాయకుల నియామక పత్రాల అందజేత

ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మడకశిర నియోజకవర్గం పరిధిలోని 41మంది అంగన్వాడీ సహాయకులకు శనివారం పట్టణం లోని ఎమ్మెల్యే క్యాంప్‌కార్యాలయంలో ఎమ్మెల్యేఎంఎస్‌రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి. స్టినివాస మూర్తి, రాష్ట్ర కుంచిటి వక్కలిగా కార్పొరేషన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణ కలసి వారి చేతులమీదుగా కొత్తగాఎంపికైన 41మంది మహిళలకు నియా మప పత్రాలను పంపిణి చేశారు.ఈకార్యక్రమంలో మడకశిర,గుడిబండసీడీపీఓలురాధ, రహమ్మతీయ, టీడీపీ క్లస్టర్ కో కన్వీనర్, మాజీ సర్పంచ్ గుండుమల చంద్రప్ప,అగళి మాజీ జడ్పీటీసీ ఉమేష్, మడకశిర వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌చైర్మన్ బిఎస్‌గురుమూర్తి,డైరెక్టర్ రామకృష్ణ, వివిధ మండలాలకు చెందిన టీడీపీ కన్వీనర్లు కల్లుమర్రినాగరాజు,తిప్పేస్వామి,సింగిల్ విండోఅధ్యక్షులుగణేష్, మద్దన్నకుంటప్ప, దాసరెడ్డి, నరేష్ ఖన్నా,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కల్లుమర్రిలో ఘనంగా అంగన్వాడీ మహోత్సవాలు

– ముఖ్య అతిథిగా టీడీపీ మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మడకశిర మండలం, కల్లుమర్రి అంగన్వాడీ కేంద్రంలోఅంగన్వాడీ మహోత్సవలనుశనివారం ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగామడకశిర మండలం తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కల్లుమర్రి నాగరాజు హాజరయ్యారు. అంగన్వాడీ ఆధ్వర్యంలోఏర్పాటు చేసినఅంగన్వాడీస్టాల్ ప్రజలనుఎంతగానో ఆకట్టుకుంది. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు, గర్భిణీ, బాలింతలకుఅందిస్తున్న పౌష్టికఆహారం,తదితరసేవలనువారు వివరించారు. కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, అంగన్వాడీ కార్యకర్తలు, సిబ్బంది, అంగన్వాడీ లబ్ధిదారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ధర్మవరం చెరువుకు మహర్దశ.. రూ.150 కోట్లతో లేక్‌ఫ్రంట్ అభివృద్ధి

- ప్రాజెక్టర్ విధానములు విజయవాడ బృందం మంత్రికి వివరింపు



**ధర్మవరం, సెప్టెంబరు 26, మనంన్యూస్** : ధర్మవరం పట్టణానికి ప్రకృతి ప్రసాదించిన వరంగా నిలిచిన ధర్మవరం చెరువును ఆధునిక హంగులతో అద్భుతమైన లేక్‌ఫ్రంట్‌గా అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. చెరువు చారిత్రక, సహజ స్వరూపాన్ని కాపాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన, ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడమే లక్ష్యమన్నారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ (ఎస్‌పీఏ) విజయవాడ బృందంతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడారు. చెరువు అభివృద్ధికి సుమారు రూ.100 కోట్ల నుంచి రూ.150 కోట్ల వరకు వ్యయం అయ్యే అవకాశం ఉందని, డీపీఆర్ పూర్తయిన అనంతరం తుది అంచనా ఖరారవుతుందని తెలిపారు.

చారిత్రక వారసత్వానికి ప్రాధాన్యం...ధర్మవరం చెరువు నిర్మాణంలో ఒడియార్ కీలక పాత్ర పోషించిన చారిత్రక నేపథ్యాన్ని భావితరాలకు పరిచయం చేయాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. లేక్‌ఫ్రంట్‌లో చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి ప్రత్యేక స్థానం కల్పిస్తామని తెలిపారు. ధర్మవరం చరిత్రకు సంబంధించిన ప్రముఖులు, సాహితీవేత్తలు, క్రీడాకారులు, చేనేత రంగానికి సేవలందించిన వారి వివరాలను ప్రజలకు పరిచయం చేసేలా ప్రత్యేక థీమ్ ప్రాంతాలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఉందన్నారు.

ఆక్రమణలు, మురుగునీటికి చెక్...దశాబ్దాలుగా మురుగు నీటితో కలుషితమవుతూ, ఆక్రమణలు, నిర్లక్ష్యం కారణంగా చెరువు సహజ స్వరూపాన్ని కోల్పోతున్న పరిస్థితిని మార్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆక్రమణలను తొలగించడం, మురుగునీరు చెరువులోకి చేరకుండా అడ్డుకోవడం, నీటిని శుద్ధి చేసి పరిశుభ్రమైన సరస్సుగా తీర్చిదిద్దడం ప్రధాన లక్ష్యాలని పేర్కొన్నారు.

16 కిలోమీటర్ల వాక్‌వే....చెరువు చుట్టూ మొత్తం 16 కిలోమీటర్ల మేర వాక్‌వే అభివృద్ధి చేయాలనే ప్రతిపాదన ఉందని మంత్రి తెలిపారు. పట్టణానికి ఆనుకుని ఉన్న సుమారు 3.5 కిలోమీటర్ల ప్రాంతాన్ని తొలిదశలో ప్రాధాన్యతగా అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. పాదచారులు, సైక్లిస్టులకు ప్రత్యేక మార్గాలు, జాగింగ్ ట్రాక్‌లు, గ్రీన్ బఫర్, సీటింగ్, లైటింగ్, భద్రతా రైలింగ్, వ్యూయింగ్ పాయింట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

ఏడు ప్రాంతాల్లో ప్రత్యేక థీమ్‌లు...చెరువు పరిధిలో ఏడు ప్రాంతాలనుప్రత్యేకంగా అభివృద్ధి చేయాలని భావిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఒక్కో ప్రాంతానికి ప్రత్యేక థీమ్‌తో యాంఫిథియేటర్, ఫుడ్ స్టాల్స్, పిల్లలు, యువత, కుటుంబాలు, వృద్ధులు సేదతీరే ప్రదేశాలు, బోటింగ్, ప్యాడ్లింగ్ వంటి సౌకర్యాలు కల్పించే అవకాశం ఉందన్నారు. పిల్లల పార్క్, బోటింగ్ డెక్స్, పార్కింగ్, టాయిలెట్లు తదితర సదుపాయాలు కూడా ప్రతిపాదనలో ఉన్నాయని చెప్పారు.

మహిళలు, పిల్లలు, వృద్ధులకు భద్రత...లేక్‌ఫ్రంట్‌లో ప్రజల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని మంత్రి తెలిపారు. మహిళలు, యువత, వృద్ధులు సాయంత్రం వేళల్లోనూ స్వేచ్ఛగా వినియోగించుకునేలా లైటింగ్, సీసీ కెమెరాలు, భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. దివ్యాంగులకు అనుకూలంగా ర్యాంపులు, హ్యాండ్‌రైల్స్, టాక్టైల్ పేవింగ్, వీల్‌చైర్‌కు అనుకూలమైన మార్గాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించినట్లు తెలిపారు.

చేనేత, స్థానిక కళలకు వేదిక...ధర్మవరం చేనేతకు మరింత ప్రాచుర్యం కల్పించడంతో పాటు నిమ్మలకుంట తోలుబొమ్మలు, కుమ్మరి కళలు, ఇతర స్థానిక కళలు, ఉత్పత్తులకు ప్రచారం కల్పించేలా లేక్‌ఫ్రంట్‌ను వినియోగించుకోవాలని భావిస్తున్నట్లు మంత్రి చెప్పారు. స్థానిక కళాకారులు, చేతివృత్తిదారులకు అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు.

సహజ స్వరూపానికి భంగం లేకుండా అభివృద్ధి...చెరువు సహజ స్వరూపాన్ని దెబ్బతీయకుండా స్థానిక మొక్కలు, పచ్చదనం, ప్రకృతి వాతావరణాన్ని కాపాడుతూ అభివృద్ధి చేయడమేలక్ష్యమని మంత్రిస్పష్టంచేశారు. బ్లూ-గ్రీన్ ల్యాండ్‌స్కేప్ ద్వారా నీడ, పచ్చదనం, ఆహ్లాదకర వాతా వరణం కల్పించేలాప్రతిపాదనలురూపొందించినట్లు తెలిపారు.

'అర్బన్ ఛాలెంజ్' ద్వారా కేంద్ర నిధులకు ప్రయత్నం... ఎస్‌పీఏ విజయవాడ బృందం ఇప్పటికే రెండుసార్లు



ధర్మవరం చెరువును క్షేత్రస్థాయిలో పరిశీలించి సమగ్ర ప్రణాళిక రూపొందించిందని మంత్రి తెలిపారు. చెరువు అంచులు, నీటి పరిస్థితి, ప్రజల వినియోగం, ప్రకృతి స్వరూపం తదితర అంశాలను అధ్యయనం చేసినట్లు చెప్పారు. డీపీఆర్ పూర్తయిన అనంతరం ప్రాజెక్టును రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 'అర్బన్ ఛాలెంజ్' విధానంలో నిధులు సాధించేందుకు ప్రయత్నిస్తామని మంత్రి తెలిపారు.

ప్రజల భాగస్వామ్యంతో 'వికసిత్ ధర్మవరం'...'వికసిత్ ధర్మవరం'లోభాగంగాపట్టణ అభివృద్ధినికోరుకునే ప్రముఖులు, మేధావులు, నిపుణులు, స్థానిక కళాకారులు, వివిధ రంగాల ప్రతినిధులను భాగస్వాములను చేసి వారి సలహాలు, సూచనలు తీసుకుంటామని సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం చెరువు కేవలం నీటి వనరు కాదని, పట్టణ చరిత్ర, ప్రకృతి, చేనేత, స్థానిక సంస్కృతికి ప్రతీకగా నిలిచే వారసత్వ సంపద అని పేర్కొన్నారు. చెరువును కాపాడుకుంటూనే భావితరాలకు అందించేలా, ప్రస్తుత తరాలకుఆహ్లాదకరమైనఅనుభూతినికల్పించేలా లేక్‌ఫ్రంట్‌నుఅభివృద్ధి చేయడమే లక్ష్యమన్నారు. సమీక్ష సమావేశంలోధర్మవరం ఆర్డీవో రాంభూపాల్ రెడ్డి, ఎస్‌పీఏ సిబ్బంది, ఈఈ సాయి కృష్ణ, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## పావగడ శ్రీ శనిశ్వర స్వామిని దర్శించుకున్న టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు అవార్డు గ్రహీత మారుతిప్రసాద్



**అమరాపురం, సెప్టెంబర్ 26, మనంన్యూస్:** కర్నాటకలోని పావగడ శ్రీ శనిశ్వర స్వామి వారిని శనివారం తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు, వి - గార్డ్ ఎస్టీమ్ క్లబ్ అవార్డు గ్రహీత పిఎస్ మారుతిప్రసాద్ కుటుంబ సభ్యులుస్వామి వారినిదర్శించు కున్నారు. ఈసందర్భంగా వారుస్వామివారికీ నవగ్రహాలు పూజ, తైలాభిషేకం తదితర ప్రత్యేక పూజలు జరిపించి మహా మంగళ హారతి తీర్థ ప్రసాదం స్వీకరిం చారు. అనంతరందేవస్థానంఅర్చకులుపూలహారంప్రసాదంఅందించి ఆశీర్వదించారు.

## నేడు మడకశిరలో కాంగ్రెస్ నిరసన

- హాజరు కానున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి - మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్



**మడకశిర, సెప్టెంబర్ 26, మనంన్యూస్:** నేడు ఆదివారం మడకశిర పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయం ఆవరణంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించనున్నట్లు మడకశిర స్థానిక మాజీ ఎమ్మెల్యే కరికెర సుధాకర్ తెలిపారు. పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ భారత ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న నిబంధనలకు వ్యతిరేఖ నిర్ణయాలను నిరసిస్తూ నేడు ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథు లుగా మాజీ మంత్రి, కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ రఘువీరారెడ్డి హాజరవుతారన్నారు. ఎంపీడీఓ కార్యాలయం ఎవరణంలోని మహాత్మా గాంధీ విగ్రహం ఉదయం 11గంటలకు తలపెట్టిన నిరసన కార్యక్రమానికి నియోజక వర్గంలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, పార్లమెంట్, నియోజకవర్గం, మండల, గ్రామ స్థాయి నాయకులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు అభిమానులు అందరూ తప్పక హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా మాజీ ఎమ్మెల్యే సుధాకర్ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం...!

- సొంత నిధులతో 40 వీధిదీపాల ఏర్పాటు.. 25వ వార్డుకు వెలుగులు
- ప్రజల ఇబ్బందులను గుర్తించి తక్షణ పరిష్కారానికి చొరవ: టీడీపీ వార్డు ఇన్‌చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు




**ధర్మవరం సెప్టెంబర్ 26 మనంన్యూస్** : ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవడం, స్థానిక సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చొరవ చూపడమే తన లక్ష్యమని టీడీపీ 25వ వార్డు ఇన్‌చార్జ్ భీమనేని ప్రసాద్ నాయుడు తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి, తనవంతు సహకారంతో సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ధర్మవరం పట్టణంలోని 25వ వార్డులో పలు వీధుల్లో రాత్రివేళల్లో సరైన వెలుతురు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం స్థానికులు భీమనేని ప్రసాద్ నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా చిన్నారులు, మహిళలు, వృద్ధులు రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని, చీకటి ప్రాంతాల్లో పాముల సంచారం ఉండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. ప్రజల సమస్యను తెలుసుకున్న భీమనేని ప్రసాద్ నాయుడు వెంటనే స్పందించి ఈ విషయాన్ని నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రజల అభ్యర్థన మేరకు పరిటాల శ్రీరామ్ సూచ నలతో తన సొంత నిధులతో 40 వీధిదీపాలను ఏర్పాటు చేయించి, శనివారం విద్యుత్ స్తంభాలకు అమర్చించారు.

ప్రజల భద్రతకు ప్రాధాన్యం...వీధిదీపాలు ఏర్పాటు కావడంతో ఇప్పటివరకు చీకటిమయంగా ఉన్న ప్రాంతాల్లో వెలుగులు నిండాయి. దీంతో రాత్రి వేళల్లో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు భద్రతకు కూడా మేలు చేకూరుతుందనిస్థానికులుతెలిపారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు రాత్రి వేళల్లో మరింత ధైర్యంగా రాకపోకలు సాగించేందుకు ఈ వీధిదీపాలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా భీమనేని ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ "ప్రజలకు అవసరమైన సమయంలో వారికి అండగా నిలవడమే నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజలు తమ సమస్యను నా దృష్టికి తీసుకు వచ్చినప్పుడు దాన్ని పరిష్కరించేందుకు నా వంతు కృషి చేయడం నా కర్తవ్యం. వార్డులో చిన్న సమస్య అయినా, పెద్ద సమస్య అయినా ప్రజలకు ఇబ్బంది కలిగించే ప్రతి అంశంపై స్పందిస్తాను" అని తెలిపారు. "ప్రజల ముఖాల్లో చిరునవ్వు చూడటమే సేవా కార్యక్రమాలకు నిజమైన సార్థకత. 29వ వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు, వార్డు అభివృద్ధికినిరంతరంకృషిచేస్తాను. ప్రజల సహకారం, పెద్దల ఆశీస్సులతో వార్డును మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే నా లక్ష్యం" అని భీమనేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు.

సేవలోనే సంతృప్తి...ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి తక్షణమే స్పందిస్తూ, తన సొంత నిధులతో 40 వీధిదీపా లను ఏర్పాటు చేయించడంపట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యను చెప్పగానే స్పందించి తమకు అవసరమైన వెలుగులు కల్పించినందుకు భీమనేని ప్రసాద్ నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారాన్ని బాధ్యతగా భావిస్తూ, తన పరిధిలో సాధ్యమైనప్రతిసహాయాన్నిఅందించేందుకు ముందుకు వస్తున్న భీమనేనిప్రసాద్‌నాయుడి సేవా కార్యక్రమంస్థానికంగాచర్చనీయాంశంగా మారింది.

## పదవీకాలం ముగిసిన మాజీ వైస్ ఎంపీపీ అంజన రెడ్డికి ఘన సన్మానం

**లేపాక్షి, సెప్టెంబర్ 26(మనం న్యూస్):** మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు అంజన రెడ్డి పదవీకాలం ముగిసిన సందర్భంగా శ్రీ వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ సభ్యులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు అంజన రెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రజా ప్రతినిధిగా తన పదవీకాలంలో మండల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అంజన రెడ్డి అందించిన సేవలు అభినందనీయమన్నారు. పదవి ముగిసినా ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. అనంతరం అంజన రెడ్డి ట్రస్ట్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ రాంప్రసాద్, రామాం



జనేయులు, లక్ష్మీనారాయణ రెడ్డి, గోవిందరెడ్డి, అశ్వత్ రెడ్డి, వీరన్న, రవీంద్రనాథ్, లక్ష్మీనారాయణ, రామలింగారెడ్డి తదితర వీరభద్ర అన్నప్రసాద సేవా ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# పోలీసు అంటే భయం కాదు ప్రజలకు భరోసా..



### దీక్షాంత్ పరేడ్ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ..

**సోమందేపల్లి టౌన్ సెప్టెంబరు 26 మనంన్యూస్ :**
పోలీసు విధుల్లో క్రమశిక్షణ, నిజాయితీ, ధైర్యం, మానవత్వం ఎంతో కీలకం. పోలీసు యూనిఫాం ప్రజలకు భరోసా కల్పించేలా పనిచేయాలి. పోలీసుఅంటే భయం కాదు ప్రజలకు భరోసా అనే భావన ప్రజల్లో కలిగేలా ప్రతి ఒక్కరూ విధులు నిర్వర్తించాలిఅని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి, వైఎస్సార్ కడప జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఎస్. సవిత నూతన పోలీసు కానిస్టేబుళ్లకు పిలుపునిచ్చారు. బాకరాపేటలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్ పోలీసు పరేడ్ మైదానంలో శనివారం 521 మంది నూతనంగా శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు కానిస్టేబుళ్ల దీక్షాంత్ పరేడ్ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఇంచార్జి మంత్రి సవిత హాజరుకాగా, జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్ల నుంచి మంత్రి గౌరవ వందనం స్వీకరించారు. క్రమశిక్షణ, సమన్వయం, ఆత్మవిశ్వాసం, విధి పట్ల అంకితభావాన్ని చాటిన నూతన కానిస్టేబుళ్లు ఇకపై ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో కీలక పాత్ర పోషించాలన్నారు. సుమారు 6 వేల మంది కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియలో అనేక అడ్డంకులను అధిగమించి నియామకాలు చేపట్టామనిమంత్రితెలిపారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు ఇచ్చే నెలవారీ స్టైపెండ్‌ను రూ.4,500 నుంచి రూ.12 వేలకు పెంచామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 శిక్షణా కేంద్రాల్లో సుమారు 5,800 మంది కానిస్టేబుళ్లు శిక్షణ పూర్తి చేసుకున్నారని తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ నేరాలు, సాంకేతిక ఆధారిత నేరాలు, మాదకద్రవ్యాల వినియోగం వంటి కొత్త సవాళ్లు పోలీసుల ముందున్నాయని సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంతోపాటు కొత్త చట్టాలపై నిరంతరం అవగాహన పెంచుకోవాలని సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం బడ్జెట్‌లో రాష్ట్ర ప్రభుత్వం పోలీసు రక్షణ రంగం పటిష్టత కోసం రూ.9.165 కోట్లు బడ్జెట్ ను కేటాయించిందన్నారు. అలాగే సమాజంలో నిరంగతర రక్షణ కల్పన దిశగా ఈగల్ వింగ్, ప్రత్యేకంగా మహిళలు, చిన్నారుల ఆత్మ రక్షణ కోసం "శక్తి" యాప్‌ని సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. దీక్షాంత్ పరేడ్ సందర్భంగా శిక్షణలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన కానిస్టేబుళ్లకు మంత్రి సవిత, కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి,ఎస్పీషెల్కేనచికేత్‌విశ్వనాథ్ పురస్కారాలు అందజేసి అభినందించారు. అనంతరం నూతన కానిస్టేబుళ్లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 11వ బెటాలియన్ కమాండెంట్ ఆనంద్ రెడ్డి, కడప డీటీసీ డీఎస్పీ అబ్దుల్ కరీం, బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ రాజశేఖర్, పోలీసు అధికారులు, జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, పోలీసు ఉన్నత అధికారులు, వివిధ కేటగిరీలకు చెందిన పోలీసు, బెటాలియన్ సిబ్బంది,శిక్షణ పూర్తి చేసుకున్న కానిస్టేబుళ్లు, వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# మురికి నీరే దిక్కా...నిర్లక్ష్యం ఇంకెన్నాళ్లు?

### – కణేకల్ మేజర్ పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం...కలుషిత నీటి సరఫరాపై ప్రజల మండిపాటు

**కణేకల్, సెప్టెంబరు 26 మనంన్యూస్:**
గ్రామప మేజర్ పంచాయతీ పరిధిలోని పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణంలోని ఉర్దూ పాఠశాల సమీపంలో, అక్బర్ వలి పీర్ల గుడి వద్ద పంచాయతీ కొళాయి ద్వారా మురికినీరు వస్తుండటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొన్ని రోజులుగా కొళాయిల నుంచి మురికిగా, కలుషితంగా నీరు సరఫరా అవుతున్నప్పటికీ సంబంధిత పంచాయతీ సిబ్బంది పట్టించుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. పైపులైన్లలో ఎక్కడైనా లీకేజీ ఏర్పడిందా? మురుగు నీరు తాగునీటి పైపుల్లోకి చేరుతోందా? అనే విషయాలను పరిశీలించి సమస్యను పరిష్కరించాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయడం లేదని వారు మండిపడు తున్నారు. తాగు నీరు కలుషితమైతే చిన్నపిల్లలు, వృద్ధులు, ఇతర



ప్రజలు అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మురికి నీరు వస్తున్న విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లినా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం ఆడకుండా పంచాయతీ అధికారులు వెంటనే స్పందించి పైపులైన్ లీకేజీని గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపైమేజర్ పంచాయతీ కార్యదర్శి మంజుళ ను ఫోన్‌కాల్ ద్వారామనం వివరణ కోరగా ఇది వరకు మా దృష్టికి కూడా వచ్చింది,బోర్‌లో నీరులేక పంపింగ్ జరుగుసమయంలోఆవిధంగా వస్తున్నా యి, ఎక్కడైనా పైప్ లైన్ లీక్‌అయిఉంటేగుర్తించి చర్యలు తీసుకుంటామని,ఈసమస్యఇప్పటిది కాదని సంవత్సరాల కాలంనుండి ఉందని దాటవేశారు. ఇప్పటికైనాస్పందించి కలుషితనీరురాకుండా చర్య లు చెప్పడతారాలేదాఅనిప్రజలు ఎదురుచూస్తున్నారు.

# 29న విద్యార్థుల మానసిక ఆరోగ్యంపై అవగాహన సదస్సులు

- ఢిల్లీ నుండి ఏడుగురు సభ్యులతో కూడిన జాత రాక
- జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన

**అనంతపురం, సెప్టెంబర్ 26, మనంన్యూస్ :**
విద్యార్థిని,విద్యార్థులలో నెలకొనే మానసిక సమస్యలపై అవగాహన కల్పించే విషయమై ఈనెల 29నఅనంతపురంనగరంలోని కె.ఎస్.ఎన్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, రాధా స్కూల్ ఆఫ్ లర్నింగ్ లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు జెవివి రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ పి.ప్రసూన తెలిపారు. శనివారం సంగమేస్ నగర్ లోని జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రధాన వక్త సెహర్ హష్మీ నాయకత్వంలోని ఏడుగురు సభ్యుల బృందం ఈ సదస్సులలో పాల్గొంటున్నట్లు ఆమె చెప్పారు. మానసిక సమస్యలపై అవగాహన కల్పించేఉద్దేశంతో వీరు"బియాండ్ ది హెురైజన్:ఎ రైడ్ ఫర్ రెసిలియెన్స్" పేరుతోగత నెల18నఢిల్లీలో ప్రారంభమైన ఈ జాత 12 రాష్ట్రాలు మీదుగా పయనించి




అనేక ప్రాంతాలలో విద్యార్థు లను కలుసుకొని వారికి మానసిక సమస్యల వల్ల ఎదురయ్యే ఇబ్బందులను గురించి అవగాహన కల్పిస్తున్నారన్నారు బెంగళూరు మీదుగా ఈనెల 28న, అనంతపురంనకు చేరుకుంటుందని, అనంతరం 29న జరిగే సదస్సులలో పాల్గొంటారని ఆమె తెలియజేశారు. టూ వీలర్ బైక్ లు పై ప్రయాణం చేస్తూ వీరు అన్ని రాష్ట్రాలలో జిల్లా ప్రాంతాలలో ఏర్పాటు చేసే సదస్సులలో పాల్గొంటున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వారిచేత అనంతపురంలో కూడాఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆమెతెలియజేశారు. ఈ కార్యక్రమంలో సదస్సు కన్వీనర్ ఎ.రాజమోహన్ జెవివి జిల్లా ప్రధాన కార్యదర్శి కె. వీరరాజు, నగర ప్రధాన కార్యదర్శి ఎస్. తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో పీజీ నీట్ పరీక్షలలో 60వ ర్యాంకు సాధింపు..

### విద్యార్థినికిఅభినందనల వెల్లువ..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** జాతీయస్థాయిలో పీజీ నీట్ పరీక్షలలోసో మందేపల్లి మండలానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ కన్వీనర్, సిద్దలింగప్ప జయంతి దంపతుల కుమార్తె ఉదయశ్రీ జాతీయ స్థాయిలో 60,ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొదటిర్యాంక్ సాధించింది. ఈ సందర్బంగ మేకలపల్లిలోని వారి స్వగృహంలో శనివారం ఉదయశ్రీ కి ఆమె తల్లిదండ్రులకు ఘన సన్మానం చేశారు మండల టిడిపి నాయకులు. ఉన్నత పరీక్షలలో మంచి ర్యాంకు సంపాదించి తల్లిదండ్రులు గ్రామానికి కీర్తి తెచ్చిన ఉదయశ్రీని వేనోళ్ల పొగిడారు. భవిష్యత్‌లో మరింత ఉన్నత ర్యాంకులు సాధించి అత్యున్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బోయవాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ డీవీ ఆంజనేయులు, పట్టణ తెదేపా అధ్యక్షులువడ్డేసూరి, ప్రసాద్, సుభాష్, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప పాల్గొన్నారు.

# శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం



**ధర్మవరం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** ధర్మవరం శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రధానాచార్యులు ఎం. ఫణికుమార్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచుకొని సమాజ సేవలో భాగస్వాములు కావాలని సూచించారు. మొక్కల పెంపకం ప్రాముఖ్యతను, పరిసరాల పరిశుభ్రతను, స్వచ్ఛతను పాటించాల్సిన ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. జాతీయ సేవా పథకం కార్యక్రమాల నిర్వాహకులు ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవా భావాన్ని పెంపొందించు కోవాలని అన్నారు. పరిశుభ్రత, పచ్చదనం కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూచురుకుగా పాల్గొనికళాశాలపరిసరాలనుపరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రధానాచార్యులు ఎం. ఫణికుమార్,జాతీయసేవాపథకంకార్యక్రమాలనిర్వాహకులుఎం. శ్రీనివాసులు, అధ్యాపకులు ఈ. రాఘవేంద్ర, అరుణ, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# మంత్రి సత్య కుమార్ యాదవ్ను కలిసిన సోమందేపల్లి బీజేపీ నాయకులు

### పార్టీ బలోపేతం.. క్షేత్రస్థాయిలో కార్యాచరణపై దిశానిర్దేశం..



**సోమందేపల్లి టౌన్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :**
పుట్టపర్తిలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జర్నలిస్టుల ఉచిత మెగా వైద్య శిబిరంకు విశేష స్పందన జర్నలిస్టుల నుండి లభిస్తోంది. ఈ నేపథ్యంలో మంత్రుని సోమందేపల్లి బిజెపి నాయకులు ఎస్ఆర్ పార్థసారధి రెడ్డి, సత్యసాయి జిల్లా అధ్యక్షులు జి ఎం శేఖర్ ఆధ్వర్యంలో కలిశారు. ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపైపార్టీనాయకులు చర్చలుజరిపారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకుల మధ్య చర్చజరిగినట్లు తెలిసింది. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యేలాకార్యక్రమాలు నిర్వహించడం,రానున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు తెలుస్తోంది.

## యర్రమంచిలో రీ-సర్వే గ్రౌండ్ ట్రూతింగ్ పరిశీలన

– ఫేజ్-5 పనులను పరిశీలించిన ఆర్డీవో టి. ఆనంద కుమార్



**పెనుకొండ సెప్టెంబర్ 26 మనంన్యూస్** : పెనుకొండ మండలంలోని యర్రమంచి గ్రామంలో రీ-సర్వే ఫేజ్-5లో భాగంగా నిర్వహిస్తున్న గ్రౌండ్ ట్రూతింగ్ పనులను పెనుకొండ రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో) టి. ఆనంద కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో జరుగుతున్న భూ కొలతలను పరిశీలించిన ఆర్డీవో, రైతులతో మాట్లాడి వారి వద్ద ఉన్న భూ రికార్డులు, పట్టాదారు పాస్‌బుక్‌లను పరిశీలించారు. క్షేత్ర స్థాయిలోచేపడుతున్న భూ కొలతలు ఆన్‌లైన్ రికార్డులతో సరిపోలుతున్నాయా లేదా అనే అంశాన్ని అధికారులను అడిగి తెలుసు కున్నారు. గ్రౌండ్ ట్రూతింగ్ నిర్వహించాల్సిన సర్వే నంబర్లకు సంబంధించి సంబంధిత పట్టాదారులకు ముందస్తుగా సమాచారం అందించి, అవసరమైన నోటీసులు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. భూ రికార్డుల పరిశీలన, కొలతల ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని,నిర్దేశిత గడువులోగా రీ-సర్వే పనులను పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ తహసీల్దార్ స్వాతి, వీఆర్వో, వీఎస్, సంబంధిత పట్టాదారులు తదితరులు పాల్గొన్నారు.

## 80 శాతం రాయితీతో ప్రత్యామ్నాయ విత్తనాలు..



**గార్లదిన్నె, సెప్టెంబర్ 26,మనంన్యూస్** : మండలంపరిధిలోని యర్రగుంట్ల గ్రామంలో రైతులకు ప్రత్యామ్నాయ పంటలైన ఉలవ, కొర్ర, జొన్న విత్తనాలను 80 శాతం రాయితీతో పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూరైతులకు ఉలవ 10 కిలోల బ్యాగ్ పూర్తి ధర రూ.740 కాగా, రూ.592 రాయితీతో రైతు వాటా రూ.148గా నిర్ణయించారు. కొర్ర 2 కిలోల బ్యాగ్ ధర రూ.120 కాగా, రూ.96 రాయితీతో రైతు వాటా రూ.24గా ఉంది. జొన్న 3 కిలోల బ్యాగ్ ధర రూ.660 కాగా, రూ.528 రాయితీతో రైతు వాటా రూ.132గా ఉంది. ఈ సందర్భంగా రైతు నరసింహారెడ్డి పొలంలో 2.5 ఎకరాల్లో జొన్న ( సిహెచ్ -14), ఉలవ విత్తనాలను కలిపి విత్తారు. ప్రస్తుతం ఉన్న నేల తేమను సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా పశుగ్రాస సమస్యను కొంతవరకు అధిగమించవచ్చని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ వో హరి, విహెచ్ఎ నరేంద్ర, ఎంపీఈఓ ప్రభావతి, విహెచ్ఎఅఖిల, నరేష్‌తో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ ఉత్సవం ప్రారంభం

**కణేకల్, సెప్టెంబరు 26 మనంన్యూస్**: కణేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని కొట్టాల వీధి 9వ అంగన్వాడీ కేంద్రంలో శనివారం అంగన్వాడీ ఉత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 25 సంవత్సరాల ప్రజాసేవను పురస్కరించుకుని ఈ కార్యక్రమాలను ప్రారంభించినట్లు నిర్వాహకులు తెలిపారు. కణేకల్ ఐసీడీఎస్ ప్రాజెక్టు బాలల అభివృద్ధి పథక అధికారి ఎ. నాగమణి ఆదేశాల మేరకు 9వ అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కార్యకర్త జ్యోతి మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, తల్లిదండ్రులు, స్థానిక ప్రజల భాగస్వామ్యాన్ని పెంచడం, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్యకు సంబంధించిన సేవలను మరింత సమర్థవంతంగా అందించడమే అంగన్వాడీ ఉత్సవం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంలో 7వ అంగన్వాడీ కేంద్రం కార్యకర్త యశోద, 16వ కేంద్రం కార్యకర్త నాగరత్నమ్మ, 13వ కేంద్రం కార్యకర్త రాధిక, ఆశా కార్యకర్త రాధమ్మ, ఆయా వన్నూరు బి., ప్రీస్కూల్ పిల్లల తల్లిదండ్రులు, గర్భిణులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# అ,ఆ లు దిద్దించి అక్షరాల వైపు నడిపించేది అంగన్వాడీలే



- అంగన్వాడీ కేంద్రాలలో రాజకీయాలు చేస్తే సహించేది లేదు
- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ హెచ్చరిక
- సికె పల్లిలో సేవా సంకల్ప్ అభియాన్ – ఆంగన్ కా ఉత్సవ్
- అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలన..
- సిబ్బందికి పలు సూచనలు చేసిన సునీతమ్మ

**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 26 మనంన్యూస్** : స్థానిక ఐసిడిఎస్ కార్యాలయము దగ్గర ఉన్న అంగన్వాడి కేంద్రమునకు సేవ సంకల్ప్ అభిమాన్ – అంగన్ కా ఉత్సవ్ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మకు ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కవితా దేవి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాన్ని ఆకర్షణీయంగా, పరిశుభ్రంగా తీర్చి దిద్దడంతో పాటు చిన్నారులకు పౌష్టికాహారం పిల్లల ఆరోగ్యం,సంరక్షణ,ప్రాథమిక విద్య, మాన సిక-శారీరక అభివృద్ధికి తొలి పునాది అంగన్వాడి కేంద్రాలేనని రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ అన్నారు. అంగన్వాడీ కార్యకర్తలకు యూనిఫామ్ చీరలు, అంగన్వాడీ సెంటర్ల పిల్లల కొరకు ప్రభుత్వం నుండి వచ్చిన ప్లేట్లు, గ్లాసులు మరియు పుస్తకాలను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం ఖాళీగా ఉన్న అంగన్వాడీ సెంటర్లలో నూతనంగా ఎంపిక చేసిన హెల్పర్స్ కు నియామకపు ఉత్తర్వులను అందజేశారు. గతంలో మౌలిక సౌకర్యాలు లేక ఇబ్బంది పడేవారమని, పరిటాల సునీతమ్మ చొరవ తీసుకున్న తర్వాతే ప్రాజెక్టు కార్యాలయంతో పాటు ప్రతి అంగన్వాడీ సెంటర్‌లో మౌలిక సదుపాయాలు కల్పించారని, అసెంబ్లీలో తమ గౌరవాన్ని పెంచేలా మాట్లాడారని అంగన్వాడీకార్యకర్తలు ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే తమ రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని అంగన్వాడీలు కోరగా.. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని పరిశీలించి పిల్లలు, గర్భిణీలు, బాలింతలతో ఆమె మమేకమయ్యారు. “మన అంగన్వాడీ – మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం – మనందరి బాధ్యత”అనేసందేశంతోప్రతికుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా 3మండలాల అంగన్వాడీకార్యకర్తలతోనిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. చిన్నపిల్లలకు మొదటి ముద్ద తినిపించి, తినడం నేర్పించేది, ‘అ ఆ’లుదిద్దించిఅక్షరాలవైపు నడిపించేది అంగన్వాడీ లేనన్నారు. వారంతా పిల్లలను ఒక తల్లి లాగా చూసుకుంటారని కొనియాడారు. లబ్ధిదారులకు ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని రకాల సేవలు, పథకాలు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. గతంలో అంగన్వాడీలకు వేతనాలుపెంచి,అంగన్వాడీలసమస్యలను పరిష్కరించిందిఒక్క టిడిపిప్రభుత్వమేననిఈ సందర్భంగా గుర్తు చేశారు. అయితే, కొందరు అంగన్వాడీ కేంద్రాల్లోరాజకీయాలు చేస్తూ,రాజకీయాలు మాట్లాడుతున్నారని..ఇలాంటివిసరైనది కాదని, కేంద్రాల్లో రాజకీయాలు చేస్తే సహించేది లేదని ఎమ్మెల్యే పరిటాలసునీతమ్మహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఎంఎస్ఎంఈ పీసీ కార్యాలయాన్ని సందర్శించిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్** : ఎంఎస్ఎంఈ పీసీ చైర్మన్ చౌడికి కృష్ణ ఆహ్వానం మేరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎంఎస్ఎంఈ పీసీ కార్యాలయాన్నిసందర్శించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగని సాదరంగా ఆహ్వానించి, ఆత్మీయంగా స్వాగతించారు. అనంతరం చైర్మన్ చౌడికి కృష్ణ ఏర్పాటు చేసిన తేనేటి విందును మందకృష్ణ మాదిగ స్వీకరించారు. అనంతరం ఇరువురు పర స్పరం ఆత్మీయంగా కలుసుకుని వివిధ అంశాలపై స్నేహపూర్వకంగా చర్చించారు. ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో జరిగింది



## యువతకు ఉచిత డిఫెన్స్ శిక్షణ... ఏటా 100 మందికి అవకాశం

**ధర్మవరం, సెప్టెంబరు 26, మనంన్యూస్** : ఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న ధర్మవరం నియోజకవర్గ యువతకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు రాష్ట్ర వైద్య, ఆరోగ్య,కుటుంబసంక్షేమ, వైద్య విద్య శాఖ మంత్రి, ధర్మవరంఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సంస్కృతి సేవా సమితి, ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న శిక్షణ కార్యక్రమం పోస్టర్‌ను శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఏటా నియోజకవర్గానికి చెందిన 100మందిఅర్హులైన యువత



ను ఎంపిక చేసి ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా శిక్షణకు దూరంకాకుండాఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు పేర్కొన్నారు. పోటీ పరీక్షలు, శారీరక దారుఢ్య పరీక్షలు, ఎంపిక ప్రక్రియకు అవసరమైన శిక్షణ, మార్గదర్శకత్వం అందిస్తామన్నారు. గతంలో ఎస్వీ డిఫెన్స్ అకాడమీ ద్వారా శిక్షణ పొందిన పలువురుఆర్మీ, పోలీస్, పారా మిలిటరీ ఉద్యోగాలు సాధించారని తెలిపారు. ఇటీవల జరిగిన అగ్నివీర్ ఎంపిక ప్రక్రియలో ధర్మవరం నుంచి 236 మంది హాజరుకాగా,220మంది ఎంపికైనట్లు పేర్కొన్నారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకునిఉచితఎంపిక కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత, ఆసక్తి ఉన్న యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. వివరాలకు..మల్లిఖార్జున, 79982 56789, నరేంద్ర: 94904 42576 సంప్రదించాలి.

## ఉపాధ్యాయుడిపై దాడిని ఖండించిన విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**బొమ్మనహాల్, సెప్టెంబరు 26 మనంన్యూస్ :** మండలంలోని ఉద్దేహాల్ మెయిన్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కెఎం. నాగేంద్రపై విధుల్లో ఉండగా పాఠశాల ప్రాంగణంలో దాడి చేయడం హేయమైన చర్య అని మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు. ఇలాంటి ఘటనలను ముక్తకంఠంతోఖండిస్తున్నామని మండల విద్యాశాఖ అధికారులు వీరన్న, మల్లికార్జున, ఉద్దేహాల్ సముదాయపాఠశాలలసమన్వయకర్త ఆదిశేషయ్య, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంజనేయులు, శరణప్ప, సురేష్‌కుమార్‌రెడ్డి, గోపాల్‌నాయక్ తదితరులు పేర్కొన్నారు. నాగేంద్రకు సంబంధిం



చిన వ్యక్తిగత సమస్యల నేపథ్యంలో ప్రత్యర్థులు బుధవారం పాఠశాల సమయానికి పాఠశాల ప్రాంగణంలోకి వచ్చి దాడికి పాల్పడినట్లు వారు తెలిపారు. ఈఘటనతోఉపాధ్యాయులు, విద్యార్థులు భయాందోళనకు గురయ్యారని, పాఠశాల ప్రాంగణంలో ఇలాంటి సంఘటన చోటుచేసు కోవడం బాధాకరమని పేర్కొన్నారు. విధుల్లో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిపై దాడి చేయడం ఏమాత్రం సమంజసం కాదన్నారు. ఏవైనా సమస్యలు ఉంటే చట్టపరమైన మార్గంలో పరిష్కరించుకోవాలని, దాడులకు పాల్పడటం సరికాదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఉద్యోగులపై, పాఠశాలల్లో ఇలాంటి దురదృష్టకర సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బొమ్మనహాల్ పోలీస్‌స్టేషన్ అధికారి నబీరసూల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ ఘటనపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీస్‌స్టేషన్ అధికారి హామీ ఇచ్చినట్లు మండల విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తెలిపారు.

# ఘనంగా భూమానందశ్రమంలో బాద్రపద శుద్ధ పౌర్ణమి వేడుకలు

- భక్తులకు వస్త్రదానం అన్నదానం
- ఆశ్రమం పిఠాదిపతులు డాక్టర్ ధనుంజయ స్వామి



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మడకశిర పట్టణ సమీపంలోని పెనుకొండ రోడ్డులోగల భూమానందశ్రమంలో బాద్రపద శుద్ధ పౌర్ణమి సందర్భంగా శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించినట్లు ఆశ్రమం పిఠాదిపతులు, ప్రముఖ వాస్తు పండిత్ చందకచర్ల డాక్టర్ ధనుంజయ స్వామి తెలిపారు. పౌర్ణమి సందర్భంగా గురుపూజ, అఖండ భజన, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించి మహా మంగళ హారతి, తీర్థ ప్రసాదం వితరణ చేసారు. ఈ వేడుకల్లో పాల్గొన్న భక్తులకు అన్నదానం, వస్త్రదానం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాకా ఉమ్మడి అనంతపురం జిల్లా, కర్ణాటకలోని వివిధ ప్రాంతాలనుంచి భక్తులు, స్వామీజీ శిష్యులు ప్రజలు పాల్గొన్నారు.



# ఫేక్ డోర్‌నెంబర్లు సృష్టించారు..

- దొంగ ఓట్లను తొలగించండి - కమిషనర్‌ను కోరిన మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వర్



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** నగరంలోని ప్రస్తుత 28వ డివిజన్ (గతంలో 23వ డివిజన్) శారదానగర్‌లో ఫేక్ డోర్ నెంబర్లు సృష్టించి దొంగ ఓట్లు ఉన్నాయని, వాటిని పరిశీలించి తొలగించాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ ఉమామహేశ్వర్ కోరారు. శనివారం కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ.. గత వైసీపీ హయాంలో అప్పటి పాలకుల ప్రోత్బలంతో లేని అడ్రస్సులు సృష్టించి షికారి చెందిన కొంత మంది ఓట్లు ఎక్కించారన్నారు. అసలు ఆ ఆడ్రస్సులు మునిసిపాలిటీలోనే లేవన్నారు. అప్పట్లో ఈ విషయంపై తాను ఫిర్యాదు చేశామన్నారు. ప్రస్తుతం కూడా అవే అడ్రస్సులతో ఓట్లు ఉన్నాయన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓట్లు పరిశీలించాల్సిన బీఎలఓలు సరిగా విధులు నిర్వ హించలేదని తెలిసిందన్నారు. కావున మీరైనా స్పందించి ఫేక్ డోర్ నెంబర్లను, ఓట్లను తొలగించాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు.

# శివునికి ప్రత్యేక పూజలు



**బత్తలపల్లి, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** భద్రపద పౌర్ణమి పురస్కరించుకొని శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం మండలం పరిధిలోని ముస్టూరు గ్రామంలో ఉన్న ప్రముఖపురాతనమైన శివాలయంలో పురోహితులు పార్ణాది చంద్రశేఖర్ శర్మ, పార్నది శ్రీకాంత్ శర్మ, పార్నది ధనుంజయ శర్మ బృందం శివునికి 24 రకాల పండ్ల రసంతో అభిషేకం, అన్నాభిషేకము, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్ర హోమం, సుదర్శన హోమం నిర్వహించారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా భక్తులు పాల్గొని స్వామివారికి మొక్కలు తీర్చుకున్నారు.

# 29న కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌కి సన్మానం



**అనంతపురం సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలోపిజీ అర్ యస్ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించిన జిల్లా కలెక్టర్ కి మరియు జాయింట్ కలెక్టర్ కి కార్యక్రమం ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ ఆధ్వర్యంలో29.09.2026న ఉదయం 11 గంటలకు రెవెన్యూ భవనంలో జరుగుతుందని ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి రాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజా సంఘాలు ఉద్యమ సంఘాలు విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా మనవి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లా కలెక్టరేట్ ఆవరణంలో ఉన్న రెవెన్యూ భవనంలో ప్రతి సోమవారం పీజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అయితే ఈ కార్యక్రమానికి తమ సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు ఎంతో ఆశతో ఫిర్యాదులు అధికారులకు అందజేస్తారు. ఆర్జీలను క్రింది స్థాయి అధికారులకు బదిలీ చేయడం మాత్రమే జరుగుతుంది. బదిలీ చేసిన ఆర్జీలు బాధితుల సమక్షంలో విచారించి క్లోజ్ చేశారా లేదా అక్రమంగా క్లోజ్ చేశారా అనే విషయాన్ని పరిశీలించడం లేదు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ దృష్టికి ఎన్నిసార్లు తీసుకొని వెళ్ళిన ఏ మాత్రం

- నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల దృష్టికి వినూత్న రీతిలో ప్రజా సమస్యలు
- ప్రజా సంఘాలు, ఉద్యమ సంఘాలు, విద్యార్థి సంఘాలు ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయండి
- ఫైట్ ఫర్ రైట్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కెపి రాజు

చలనం లేదు. అధికారులను నిరసిస్తూ ఆగస్టు 24న ఫైట్ ఫర్ రైట్స్ సంస్థ పిలుపుమేరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసినప్పటికీ ఎలాంటి స్పందన లేదు. అధికారులు ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ప్రజలసమస్యలుఎలాపరిష్కారం అవుతాయి. అధికారులకు మాకు ఎలాంటి విభేదాలు ఎలాంటి వ్యక్తిగత కక్షలు లేవు. కేవలం మా ప్రయత్నం పరిపాలనలో పారదర్శకత అధికారుల్లో జవాబుదారితనం కోసం ఈ ప్రయత్నం అన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ తక్షణమే రాజీనామా చేయాలి

- యూ జేఏసీ నాయకులు డిమాండ్



**అనంతపురం, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని యూజేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం యూజేఏసీ కార్యాలయంలో కన్వీనర్ సి.జాఫర్, వర్కింగ్ ప్రెసిడెంట్ బాబాషా, జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ చైర్మన్ కాగజ్ ఘర్ రిజ్వాన్, చాందిని మస్జీద్ ముత్వల్లి రఫీ భాయ్, జమాతే ఇస్లామీ నగర కార్యదర్శి హాజీపీరా తదితరులు మాట్లాడారు. భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నిర్ణయాలపై, కేంద్ర ఎన్నికల సంఘంలోని ఇద్దరు ఎలక్షన్ కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు 'ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్' పరిశోధనాత్మక నివేదిక వెల్లడించింది. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్), ఓటర్ల డేటాబేస్ కేంద్రీకరణ, ఇతర కీలక పరిపాలనా మార్పులపై ఈ విభేదాలు బయటపడ్డాయన్నారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పిలవబడుతున్న భారత దేశంలో స్వేచ్ఛా యుతమైన, నిష్పక్షపాతమైన, పార దర్శక ఎన్నికల వ్యవస్థ ఈ దేశానికి ప్రాణం వంటిదని, అలాంటి ఎన్నికల వ్యవస్థని నిర్వీర్యం చేసేవిధంగా ఏక పక్ష ధోరణిలో నిర్ణయాలు తీసుకుంటూ ఎన్నికల వ్యవస్థ స్వయం ప్రతిపత్తిని భారత రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని భారత ఎన్నికల కమిషనర్ భ్రష్టు పట్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆంగ్ల పత్రికలో 2 రోజుల క్రితం ఇన్వెస్టిగేషన్ జర్నలిస్ట్ ప్రచురించిన వ్యాసం దేశాన్ని కుదిపేసిందన్నారు. ఎన్నికల కమిషన్‌లో ఉన్న ముగ్గురు సభ్యులలో, ఇద్దరు సభ్యులు జ్ఞానేష్ కుమార్ తీలుకుంటున్న, అవలంభిస్తున్న ఏకపక్ష ధోరణిపై తిరుగుబాటు చేస్తూ దాదాపు 14 సార్లు వారి అభ్యంతరాలని తెలపారన్నారు. ఇంతలా బరితెగించి ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తున్న ఈసీఐ జ్ఞానేష్ కుమారునిపై విచారణ చేయాలని డిమాండ్ చేశారు. వైసీపీ నాయకులు షేక్ జావీద్, జాకీర్, షఫీ, షెక్షావలి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలో చాకలి ఐలమ్మ జయంతి కార్యక్రమం

రజక సంఘం ఆధ్వర్యంలో నివాళులు...



**ధర్మవరం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** పట్టణంలోని గంగమ్మ గుడి సమీపంలో రజకుల కుల సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ప్రాంతంలో రజకుల హక్కుల కోసం, భూమి కోసం, విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలిచి పోరాడిన మహిళగా ఐలమ్మను పేర్కొన్నారు. రజకుల సామాజిక హక్కులు, ఆత్మగౌరవం కోసం ఆమె చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచిందని కార్యక్రమంలో మాట్లాడిన వారు తెలిపారు. ముఖ్యంగా మహిళగా పలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగించిన ఐలమ్మ చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలనుస్మరించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రజకుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంఘం సభ్యులు ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలోకొత్తకోట రామాంజినేయులు, గంగాధర్, నరేంద్ర, గంగమ్మ గుడి పూజారి ఆనంద్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

# వర్ధంతి సందర్భంగా అన్నదాన సేవా కార్యక్రమం

**బత్తలపల్లి, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** తాడిమర్రి మండలం చిలకొండాయపల్లి గ్రామంలో కోణిదెల వెంకటరామయ్య, ప్రభావతమ్మ వర్ధంతి సందర్భంగా కుమారులు కోణిదెల జగదీష్, మాజీ తెదేపా మండల కన్వీనర్ కోణిదెల సాయిప్రసాద్, మాజీ ఎంపీపీ కోణిదెల రాజశేఖర్ అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. తల్లిదండ్రుల జ్ఞాపకాలను సేవా కార్యక్రమాల ద్వారా సజీవంగా ఉంచడం కంటే గొప్ప నివాళి మరొకటి లేదని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు. తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చేపట్టిన ఈ అన్నదాన సేవా కార్యక్రమం ద్వారా వారి స్మృతికి ఘన నివాళి అర్పించారు. ధర్మవరం నియోజకవర్గానికి శ్రీ నాగిరెడ్డి గారు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చిల్లకొండయ్యపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీకి ఇళ్లు మంజూరు చేయడంతో పాటు విద్యుత్, రహదారులు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంలో కృషి చేశారని గ్రామస్థులు గుర్తుచేసుకున్నారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం సేవాభావంతో పనిచేసిన ఒక మనసున్న మారాజును కోల్పోయామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వారి సేవలను, చేసిన



మేలును ఎప్పటికీ మరువలేమని తెలిపారు. కోణిదెల వెంకటరామయ్య, ప్రభావతమ్మ గారి ఆత్మలకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని తెలిపారు.

# జై జై గణేశా బాయ్ బాయ్ గణేశా

■ అమరాపురంలో కన్నుల పండుగగా మహారాజా గణేష్ నిమజ్జన వేడుకలు ■ భక్తిశ్రద్ధలతో సాగిన శోభాయాత్ర



**అమరాపురం , సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో శ్రీ వరసిద్ధి వినాయక సేవా సంఘం ఆధ్వర్యంలో పాత పోలీసు స్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మహారాజా గణపతి నిమజ్జనంలో భాగంగా శనివారం జై జై గణేశా బాయ్ బాయ్ గణేశా అంటూ భక్తుల నినాదాలతో కేరళకు చెందిన పాలక్కాడ్ శ్రీ శక్తి కళారూపంలో, కర్నాటకలోని బెళ్తాశీగడి వారి కరగా, బొమ్మ నృత్యం, తమిళనాడుకు చెందిన కోయశీబత్తూరు(రోబో) బొమ్మల ప్రదర్శన మహిళల వీరాగాసే, కంప్లి తషా డ్రమ్స్, భారీ విన్నుతా డీజే పాటలతో రంగు రంగుల మ్యూజిక్ లైట్లతో యువత నృత్యాలతో, డప్పుల దరువులతో యువత కేరింతలు భక్తుల నృత్యాలతో అమరాపురం పట్టణం గణేశ్ నామస్మరణతో మార్మోగింది. గణేష్ నవరాత్రులలో భాగంగా ప్రతిష్ఠించిన మహారాజా గణపతి విగ్రహాశీను భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన అనంతరం నిమజ్జన వేడుకలను కన్నుల పండుగానిర్వహించారు.మహారాజాగణేష్ మండపాల వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ప్రత్యేక పూజలు, హారతులు నిర్వహించి గణనాథుడికి వీడ్కోలు పలికారు. అనంతరం అలంకరించిన వాహనంపై వినాయక విగ్రహం ఉంచి శోభాయాత్రగాతరలించారు.శోభాయాత్రలో చిన్నారులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. కేరళ, తమిళనాడు కర్నాటక వారి వీరగాసే, బొమ్మల నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. గణపతి బప్పా మోరియా.. జై జై గణేశా.. అంటూ భక్తులు చేసిన నినాదాలతో అమరాపురం పట్టణంలోని వీధులు మార్మోగాయి. పలుచోట్ల భక్తులు స్వామివారికి హారతులు ఇచ్చి, పూజలు నిర్వహించి తమ భక్తిని చాటుకున్నారు.గణనాథుడి నిమజ్జనాన్ని పురస్కరించుకుని పట్టణంలో సందడి వాతావరణం నెలకొంది. కుటుంబ సమేతంగా ప్రజలు శోభాయాత్రను వీక్షించేందుకు తరలి వచ్చారు. గణేశుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు ప్రార్థించారు.నిమజ్జన వేడుకలు ప్రశాంతంగా జరిగేలా స్థానిక ఎస్ఐ ఎస్. వలీబాషా తన పోలీసు సిబ్బందితో గట్టి బందోబస్తు చేపట్టారు.శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలుచోటుచేసుకోకుండా భద్రతాచర్యలు చేపట్టారు. భక్తుల జైజై ధ్వానాలు, డప్పుల దరువులు, యువతఉత్సాహం, గణనాథుడి నిమజ్జన ఘట్టంతో అమరాపురంలో మహారాజా గణేష్ ఉత్సవాలు భక్తి,ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి.



## అంగన్వాడీ టీచర్ అంజలీలను సన్మానించిన ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ



**చెన్నేకొత్తపల్లి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** సేవా సంకల్ప్ అభిమాన్- అంగన్ కా ఉత్సవ్ కార్యక్రమానికి విచ్చేసిన రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ మండలంలోని చిన్నపల్లి గ్రామంలో అంగన్వాడీ టీచర్ గా విధులు నిర్వహిస్తున్న అంజలీల గత 33 సంవత్సరాలుగా విధులు నిర్వర్తిస్తోంది, చిన్న పల్లి గ్రామంలో చిన్నారులను ప్రైవేటు ( కాన్వెంట్) పాఠశాలలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలోనే పౌష్టికాహారం, పోషణ, చిన్నారుల ఆరోగ్యం మంచి నడవడికలను చిన్నారులకు నేర్పించి, అంగన్వాడీ కేంద్రానికి వచ్చే పిల్లలను సొంత పిల్లలుగా భావించి ఆప్యాయంగా సేవలు అందించి, ప్రాథమిక విద్య బలోపేతానికి ఆమె ఎంతో కృషి చేశారు. అలాగే గర్భిణి స్త్రీలు, బాలింతల ఆరోగ్యం మరియు ప్రజలను నిరంతరం చైతన్య పరుస్తూ ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు అందించే ఫలాలను తెలియజేయడం, ప్రభుత్వం ఆదేశాల ప్రకారం నిర్వహించే అన్ని సేవా కార్యక్రమాలను విజయవంతంగా అవగాహన కల్పించి నిర్వహించడంలో అంగన్వాడీ టీచర్ అంజలీల గుర్తింపు పొందింది ఆమె సేవలను గుర్తించిన రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ, సిడిపిఓ కవితా దేవి పూల హారము, శాలువా , జ్ఞాపిక తోసత్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, అంగన్వాడీలు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

– ఎమ్మెల్యే ఎంఎస్ రాజు మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు



**మడకశిర, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** మడకశిర నియోజక వర్గంలోని 192 మంది బాధితలబ్దిదారులకు రూ 74.04 లక్షలువిలువగలముఖ్య మంత్రి సహాయనిది చెక్కులను పంపిణీ చేసినట్లు ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామిలు తెలిపారు. మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం వారితో పాటు రాష్ట్ర బాలల పరిరక్షణ కమిషన్ సభ్యుడు డాక్టర్ డి.శ్రీనివాసమూర్తి,రాష్ట్ర కుంచిటివక్కలిగా కార్పొరే షన్ చైర్మన్ ఎన్. లక్ష్మీనారాయణలు కలసి లబ్ధిదారులకు సీఎం సహాయనిది చెక్కులను పంపిణీ చేసారు.రాష్ట్రకుంచిటి వక్కలిగాసాధికారతకన్వీనర్వివిఎం పాండు రంగప్ప,మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి,అగళి మాజీ జడ్పీటీసీ ఉమేష్,పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.




## 80 శాతం సబ్సిడీ ఉలవల విత్తనం కోసం రిజిస్ట్రేషన్లు ప్రారంభం

– అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్

**అమరాపురం, సెప్టెంబర్ 26,మనంన్యూస్:** 80శాతం రాయితితో ప్రభుత్వం రైతులకు పంపిణీ చేస్తున్న ఉలవలుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించినట్లు అమరాపురం మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. శనివారం తన కార్యాలయంలో విలేకరులతో అయన మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితుల కారణంగా ప్రత్యామ్నాయ పంట సాగు చేసేందుకు ప్రభుత్వశీ 80 శాతం రాయితితో ఉలవలు పంపిణికి సోమవారం నుండి శ్రీకారం చుట్టనున్నట్లు అయన తెలిపారు. అమరాపురం మండలంనకు 380 క్వింటాళ్ల ఉలవల విత్తనాలు రావడం జరిగిందన్నారు . ఇప్పటికే కొన్ని రైతు సేవా కేంద్రాలకు ఉలవల విత్తనాలు చేరుకోగా, మిగిలిన రైతు సేవా కేంద్రాలకు కూడా త్వరలోనే స్టాక్ రానుందన్నారు.80 శాతం సబ్సిడీ తో 10 కేజీల ఉలవల ప్యాకెట్ పూర్తి ధర రూ 740 కాగా, ప్రభుత్వం ఇచ్చే 80% సబ్సిడీ (రూ 592) పోను రైతు వాటాగా కేవలం రూ 148 మాత్రమే చెల్లించాల్సి ఉంటుందన్నారు. విత్తనం కావాల్సిన అర్హులైన రైతులు సోమవారం నుంచి తమ పరిధిలోని రైతు సేవా కేంద్రాల్లో తమ పేర్లనురిజిస్ట్రేషన్చేసుకోవాల్సిందిగాఏఓ తెలిపారు. ఉలవలు పప్పుధాన్యాల రకానికి చెందిన పంట కావడం వల్ల దీనిని సాగు చేయడం ద్వారా నేలలో నత్రజని శాతం పెరిగి భూసారం, పోషకాలు మెరుగవుతాయన్నారు.కావున అమరాపురం మండల పరిధిలోని రైతులందరూ సోమవారం నుంచి తమ సమీప రైతు సేవా కేంద్రాల్లో విత్తనం కోసం రిజిస్ట్రేషన్ చేసుకుని, 80% సబ్సిడీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్ కోరారు.



## ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా ఎదగడంతోపాటు

## సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగాతమ ప్రతిభను తీర్చిదిద్దుకోవాలి

ఎంపి.అంబికా లక్ష్మీనారాయణ



**అనంతపురం సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** అనంతపురం ఎస్ఎస్బీఎన్ డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన "యువత భవితకు భరోసా" కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబిక లక్ష్మీనారాయణ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత భవితకు భరోసా కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని, వికసిత్ భారత్ 2047 లక్ష్యాలను ప్రస్తావిస్తూ, దేశ భవిష్యత్తును నిర్మించడంలో యువత పాత్ర ఎంతో కీలకమని విద్యార్థులకు వివరించాడు. ప్రతి విద్యార్థి వ్యక్తిగతంగా ఎదగడంతో పాటు సమాజానికి, దేశానికి ఉపయోగపడే విధంగా తమ ప్రతిభను తీర్చిదిద్దుకోవాలని సూచించాడు. విద్యార్థులు తమ ఆలోచనలు, సృజనాత్మకతను నాయకులు మరియు ప్రభుత్వంతో పంచుకోవాలని, సమాజ అభివృద్ధికి ఉపయోగపడే మంచి ఆలోచనలు, సూచనలను ప్రభుత్వానికి అందించడం ద్వారా పాలనలో యువత భాగస్వాములు కావాలన్నారు.ప్రతి విద్యార్థి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకుని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు కష్టపడి పనిచేయాలి. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ఎంఎస్సీ, ఎంఈ





వంటి ఉన్నత విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు భవిష్యత్తులో వ్యాపారవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని, అలాగే ప్రభుత్వ ఆధ్వర్యంలోఅందుబాటులోఉన్న వివిధ అప్లికేషన్లు, డిజిటల్ సేవలను విద్యార్థులు తెలుసుకుని సద్వినియోగం చేసుకోవాలి. జ్ఞానం, నైపుణ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి తమ కుటుంబానికి, అనంతపురానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాల న్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సరితకు,పూర్వ విద్యార్థి సత్య రామ్ కు, అధ్యాపకులు, సిబ్బంది మరియు విద్యార్థులందరికీ అభినందనలు తెలియజేస్తున్నాన న్నారు. యువత కలలు కనాలి... లక్ష్యాలను నిర్దేశించుకోవాలి... వాటిని సాధించే వరకు నిరంతరం కృషి చేయాలి. యువత సాధించే విజయాలే వికసిత్ భారత్ 2047 నిర్మాణానికి బలమైన పునాది అన్నారు.

## అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**కణేకల్, సెప్టెంబరు 26 మనంన్యూస్ :** అప్పులబాధతో ఓవ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోనియర్రగుంటగ్రామంలో శనివారం చోటుచేసు కుంది. పోలీసుల వివరాల మేరకు గ్రామానికి చెందిన జగలూరి తిమ్మారెడ్డి (35)మద్యానికిబానిసై అప్పుల బాధతో ఇబ్బందులు పడుతున్నాడు. శనివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు పోలీసులకుఫిర్యాదు చేశారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు మండల ఎస్ఐ నాగమధు తెలిపారు. మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించిన అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. మృతుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఘటనకుసంబంధించిపూర్తివివరాలుతెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

## పాడి చెత్త సేకరణతో పరిశుభ్రతకు ప్రోత్సాహం..



గాండ్లపెంట సెప్టెంబర్ 26 మనంన్యూస్ : గ్రామాల్లో పరిశుభ్రతను పెంపొందించడంతో పాటు పొడి చెత్తను సక్రమంగా సేకరించి పునర్వి నియోగానికి ఉపయోగపడేలా ప్రజల్లో అవగాహన కల్పించేందుకు దసరా ధమాకా ఆఫర్‌ను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో రామకృష్ణ తెలిపారు. మండల పరిధిలోని కటారుపల్లి గ్రామంలో శనివారం పొడి చెత్త సేకరణ ప్రత్యేక కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ ఇళ్ల వద్ద పేరుకుపోయే పొడి చెత్తను తడి చెత్తతో కలపకుండా విడిగా సేకరించి పంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామంలోని ప్రతి కుటుంబం ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని కోరారు. పొడి చెత్తను ఎక్కువగా సేకరించి అందించే కుటుంబాలను ప్రోత్స హించేందుకు దసరా ధమాకా ఆఫర్‌ను అమలు చేస్తున్నట్లు తెలిపారు. 10 కిలోల కంటే ఎక్కువ పొడి చెత్తను అందజేసిన వారికి టోకెన్ అందజేస్తామని చెప్పారు. టోకెన్ పొందిన వారిలో అక్టోబర్ 22న లాటరీ నిర్వహించి మొదటి, రెండో, మూడో బహుమతులకు విజేతలను ఎంపిక చేస్తామని తెలిపారు. లాటరీలో విజేతలుగా నిలిచిన వారికి అక్టోబర్ 24న పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా బహుమతులు అందజేస్తామని వెల్లడించారు. పొడి చెత్తను రోడ్లపై, కాలువల్లో, బహిరంగ ప్రదేశాల్లో పడేయకుండా పంచాయతీ సిబ్బందికి అందించాలని ఎంపీడీవో సూచించారు. చెత్తను వేరు చేసి ఇవ్వడం ద్వారా గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు పారిశుధ్య నిర్వహణ సులభతరం అవుతుందని తెలిపారు. దసరా ధమాకా కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకుని పరిశుభ్రమైన గ్రామాల నిర్మాణానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో యోగి వేమన ఆలయ పీఠాధిపతి నంద వేమారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు వసుంధర, హరినాథ్, ఇలియాజ్, విద్యార్థినీ,విద్యార్థులు,పలువురుఅధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు 80 శాతం రాయితీపై ఉలవల విత్తనాలు

గాండ్లపెంట సెప్టెంబర్ 26 మనంన్యూస్ : ఖరీఫ్-2026లో వేరుశనగ, కంది సాగు చేసుకోలేని రైతులకు ప్రత్యామ్నాయ పంటగా ఉలవల సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం 80 శాతం రాయితీపై ఉలవల విత్తనాలను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఏఓ షాదబ్ తెలిపారు. మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రంలో శనివారం ఉలవల విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ షాదబ్ మాట్లాడుతూ 10 కిలోల ఉలవల విత్తనాల బస్తా పూర్తి ధర రూ.740 కాగా, ప్రభుత్వం 80 శాతం రాయితీగా రూ.592 భరిస్తుందని, రైతు వాటాగా కేవలం రూ.148 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరత తదితర కారణాలతో ప్రధాన పంటలు సాగు చేయలేని రైతులు ప్రత్యామ్నా యంగా ఉలవల సాగు చేసుకోవాలని సూచించారు. మండలంలోని ఏడు రైతు సేవా కేంద్రాలకు మొత్తం 300 క్వింటాళ్ల ఉలవల విత్తనాలు పంపిణీకి సిద్ధంగాఉన్నాయని ఏఓతెలిపారు. అర్హత కలిగినరైతులు ఆలస్యం చేయకుండా సమీప రైతు సేవా కేంద్రాలను సంప్రదించి విత్తనాలు పొందాలని కోరారు. విత్తనాల కోసం రైతులు మొబైల్ ఫోన్, ఆధార్ కార్డు, పట్టాదారు పాస్‌బుక్ వెంట తీసుకురావాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీని రైతులు సద్వినియోగం చేసుకుని ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని ఏఓ షాదబ్ కోరారు. ఉలవల సాగుతో తక్కువ నీటి వనరులతోనూ పంటను సాగు చేసుకునే అవకాశం ఉంటుందని, రైతులు వ్యవసాయ శాఖ సూచనలు పాటిస్తూ సాగు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఈఓ ఫిరోజ్, మండల కన్వీనర్ ప్రసాద్, సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామానుజులు రెడ్డి, మాజీ సొసైటీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ కాకర్ల రవీంద్రారెడ్డి, సిద్దారెడ్డి, చంద్ర, డీలర్ బాబు, అక్రమ్, దొనకొండ ఆనంద్, మాజీ మండల కోఆప్షన్ సభ్యుడు సికిందర్, హరి, లక్ష్మీనర్సారెడ్డి పాల్గొన్నారు.



# ఎంపీడీవోపై కాంగ్రెస్ నేత గౌని ప్రతాప్‌రెడ్డి ధ్వజం

- పసుపు కండువాపై అంత మమకారముంటే పదవికి రాజీనామా చేసి టీడీపీలో చేరండి
- ప్రజాదర్బార్‌లో నిబంధనలకు విరుద్ధంగా టీడీపీ నేతలకు ప్రాధాన్యమిచ్చారని ఆరోపణ



రాయదుర్గం , సెప్టెంబరు 26 మనంన్యూస్ : నియోజకవర్గం లోని డి.హీరేహాళ్ మండల అభివృద్ధి అధికారిపై రాయదుర్గం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి, అధ్యక్షుడు గౌని ప్రతాప్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ప్రభుత్వ అధికారి హోదాలో ఉంటూ తెలుగుదేశం పార్టీ నేతలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సందర్భంగా గౌని ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. పసుపు కండువాపై అంత మమకారం, పసుపు నేతలపై అంత ప్రేమ ఉంటే ప్రభుత్వ పదవికి రాజీనామా చేసి తెలుగుదేశంపార్టీలోచేరాలనిఎంపీడీవోకు సూచించారు. ప్రభుత్వ అధికారిక ప్రజాదర్బార్ కార్యక్రమానికి సంబంధించిన ప్రకటనలో తెలుగుదేశం పార్టీ నాయకుడి పేరును ఏ హోదాలో, ఏ నిబంధనల ప్రకారం చేర్చారో అధికారులు స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలు నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లేందుకు నిర్వహించిన ప్రజాదర్బార్‌లో సంబంధిత అధికారులు పాల్గొనడం స్వాగతించదగ్గ విషయమేనన్నారు. అయితే అధికారుల కంటే ఎక్కువగా తెలుగుదేశం పార్టీ నాయకులు వేదికపై కనిపించడం ఆశ్చర్య కరంగా ఉందన్నారు. సామాన్య ప్రజలు తమ గ్రామాల్లోని పెద్దలు లేదా ఇతరులపై ఫిర్యాదు చేయాలను కుంటే, ఎమ్మెల్యే చుట్టూ పార్టీ నాయకులు ఉండడంతో స్వేచ్ఛగా తమ సమస్యలను ఎలా చెప్పగలరని ప్రశ్నించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో నిబంధనలు, అధికారిక ప్రోటోకాల్ పాటించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. ప్రోటోకాల్ లేని పార్టీ నాయకులకు ప్రాధాన్యం కల్పించడం అధికార దుర్వినియోగానికి దారితీస్తుందని ఆరోపించారు. ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారికి ఫిర్యాదు చేస్తామని, శాఖాపరమైన చర్యలు తీసుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని గౌని ప్రతాప్‌రెడ్డి తెలిపారు.

# రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి

ఉద్దేహాళ్, సెప్టెంబరు 26 మనం న్యూస్: రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. మండలం లోని ఉద్దేహాళ్ గ్రామంలో శనివారం రైతులు, కూలీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తుంగభద్ర జలాలు అనంతపురం జిల్లాలోని బొమ్మనహాళ్ మండలంలోకి ప్రవేశించిన సమయంలో ప్రభుత్వం నాట్లు వేయరాదని నిబంధనలు విధించిందన్నారు. దీంతో రైతులు అందుబాటులో ఉన్న కొద్దిపాటి నీటితో బోర్ల కింద అరకొరగా సాగు చేశారని తెలిపారు. అనంతరం వర్షాలు కురవడంతో నాట్లు వేసేందుకు అవసర మైన నారు అందుబాటులో లేక రైతులు తీవ్రంగా నష్టపోయారని పేర్కొన్నారు. సాగు చేసిన రైతులకు ఎకరాకు రూ.50 వేల పరిహారం, విత్తనాలు వేసి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులకురుణాలు, పశువులకు పశుగ్రాసం, ఉపాధి పనులు, కూలీల పనిదినాలు పెంచాలని కోరారు. కరువు భృతిగా పేద కుటుంబాలకు రూ.10 వేల చొప్పున అందించాలని డిమాండ్ చేశారు. ఈ



డిమాండ్ల సాధన కోసం సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించనున్న కార్యక్రమానికి మండలంనుంచి పెద్దసంఖ్యలోనాయకులు, రైతులు తరలిరావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నాగేంద్ర, నాగమణి, రాష్ట్ర నాయకురాలు తదితరులతో పాటు కళాబృందం, విద్యార్థి బృందం, హమాలీ బృందం పాల్గొన్నారు.

# ఎన్నికల సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ నిరసన

– కళ్లకు గంతలు కట్టుకుని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆందోళన



రాయదుర్గం, సెప్టెంబరు 26 మనంన్యూస్: కేంద్ర ఎన్నికల సంఘం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం రాయదుర్గం పట్టణంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. నిరసనలో భాగంగా నాయకులు కళ్లకు గంతలు కట్టుకుని తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు అనిల్‌కుమార్ మాట్లా డుతూ ఎన్నికల సంఘం నిర్ణయాలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నాయని ఆరోపించారు. ఓటు హక్కు, ఓటర్ల జాబితాలో అవకతవకలకు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ బాధ్యత వహించాలని, ఆయనను వెంటనే విధుల నుంచి తొలగించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీనామా చేయాలని కోరారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, దాని పరిరక్షణలో ఎన్నికల సంఘం పారదర్శకంగా వ్యవహరిం చాల్సిన అవసరం ఉందన్నారు. ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలులేవనెత్తుతున్న అభ్యంతరాలపై ఎన్నికల సంఘం స్పష్టత ఇవ్వాలని కోరారు. రానున్న కొన్ని రాష్ట్రాల శాసనసభ ఎన్నికల విషయంలో కూడా సమగ్ర పరిశీలన చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మహ బూబ్‌బాషా, రఫీక్, ఉమర్‌ఫారూఖ్, కలిక బిలాల్‌సాబ్, అల్లాబకాష్, వెనుకబడిన తరగతుల జిల్లా ఉపాధ్యక్షుడు వద్దే జయన్న, తిప్పేస్వామి, వెంకటేశులు, ఎన్ఎస్‌యూఐ నాయకులు అనిల్, జోసెఫ్, నితిన్, జానీ తదితరులు పాల్గొన్నారు.

# కేటీఎస్ డిగ్రీ కళాశాలలో ఖాళీలను భర్తీ చేయాలి

- 900 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని తక్షణ చర్యలు తీసుకోవాలి
- అధ్యాపక, బోధనేతర సిబ్బంది కొరతపై ఏఐవైఎఫ్ ఆందోళన

రాయదుర్గం, సెప్టెంబరు 26 మనం న్యూస్: పట్టణంలోని ఉదేగోళం సమీపంలో ఉన్న కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని అఖిల భారత యువజన సమాఖ్య అనంతపురం జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కావలి కొట్రేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాయదుర్గంలోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో బీఏ, బీకాం, బీఎస్సీ ప్రథమ, ద్వితీయ, తృతీయ సంవత్సరాల్లో సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఇంతమంది విద్యార్థులు ఉన్న కళాశాలలో బోధనేతర సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. జూనియర్ సహాయకులు, గుమాస్తాలు, కార్యా లయ సహాయకులు, పరిచారకులు, గ్రంథాలయ సహాయకులు,ప్రయోగశాల పరిచారకులు, కంప్యూ టర్ నిర్వాహకులు, రికార్డుల నిర్వహణ సిబ్బంది



వంటి కీలక పోస్టులు ఖాళీగా ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుతం ఉన్న కొద్దిమంది సిబ్బందిలో కొందరు అనారోగ్య కారణాలతో విధులకు హాజరు కాకపోవడంతో కార్యాలయ నిర్వహణ, విద్యార్థుల రికార్డులు, ధ్రువపత్రాల జారీ, హాజరు నమోదు, దస్త్రాల నిర్వహణ, గ్రంథాలయం, ప్రయోగశాల పనుల భారం బోధనా సిబ్బందిపైనే పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 355 మంది జూనియర్ కళాశాల అధ్యాపకులకు డిగ్రీ కళాశాల అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించడం స్వాగతించదగ్గ విషయమేనన్నారు. అయితే పదోన్నతులు పొందిన వారిని తిరిగి జూనియర్ కళాశాలల్లోనే కొనసాగించడం వల్ల డిగ్రీ కళాశాలల్లో అధ్యాపకుల కొరత ఏర్పడు తోం దని తెలిపారుపదోన్నతిపొందిన అధ్యాపకులను వెంటనే డిగ్రీ కళాశాలల్లో నియమించి, వారి స్థానంలో జూనియర్ కళాశాలల్లో ఏర్పడే ఖాళీలను అర్హులైన అతిథి అధ్యాపకులతో ఒప్పంద ప్రాతిప దికన భర్తీ చేయాలని కోరారు. ఏఐవైఎఫ్ ప్రధాన డిమాండ్లు...రాయదుర్గం కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఖాళీగా ఉన్న బోధనేతర పోస్టులను వెంటనేభర్తీచేయాలి. పదోన్నతి పొందిన 355 మంది అధ్యాపకులను వెంటనే డిగ్రీ కళాశాలల్లో నియమి ంచాలి. జూనియర్ కళాశాలల్లో ఏర్పడే ఖాళీలను అర్హులైనఅతిథిఅధ్యాపకులతోఒప్పంద ప్రాతిపదికన భర్తీ చేయాలి. 900 మంది విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలోపెట్టుకుని ఉ న్నతాధికారులు తక్షణమే స్పందించి సమస్యలను పరిష్కరించాలి. ప్రభుత్వం వెంటనేస్పందించకపోతేవిద్యార్థులతోకలిసి కళా శాల ఎదుట, జిల్లా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున ఆం దోళనలుచేపడతామనికావలికొట్రేష్ హెచ్చరి ంచారు. సమావేశంలో నియోజ కవర్గ అధ్యక్షుడు కుమార్, కార్యదర్శి నాగయ్య, అశోక్ పాల్గొన్నారు.

# “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్” ప్రారంభం

- మదనపల్లిలో కేంద్ర ఆర్థిక మంత్రి, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రితో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ ▪ రాయలసీమ రైజింగ్” గురించి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యాన రైతులకు, పారిశ్రామికవేత్తలకు, విద్యార్థులకు, ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలి
- ఈనెల 26వ తేదీ నుంచి అక్టోబర్ 05 వరకు అవగాహన కార్యక్రమాలు ▪ జిల్లా నుంచి సుమారుగా రూ.2,252 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగింది ▪ జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్



**అనంతపురం,కలెక్టరేట్ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో శనివారం “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్” అంశంపై జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలుపుకొని, రాయలసీమలో “గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్” తో హార్టికల్చర్ ని గ్లోబల్ స్థాయికి తీసుకెళ్లడానికి ఒక ఉద్యమం ప్రారంభిస్తున్నారని తెలిపారు. అక్టోబర్ 2వ తేదీ మదనపల్లెలో దీనికి సంబంధించిన కార్యక్రమాన్ని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ , కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభిస్తారన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి ఒక్క ఉద్యాన రైతులకు, పారిశ్రామిక వేత్తలకు, విద్యార్థులకు, ప్రజలకు, అందరికీ విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుమారుగా 10 జిల్లాల్లో ఈ గ్లోబల్ హార్టికల్చర్ హబ్ - రాయలసీమ రైజింగ్ ప్రాజెక్ట్ కింద లబ్ధి పొందడానికి అవకాశాలు ఉన్నాయని, ఈ 10 జిల్లాల్లో అనంతపురం జిల్లా కూడా భాగస్వామ్యమై ఉందన్నారు. దీనిలో భాగంగా సుమారుగా రాబోయే 3 సంవత్సరాలలో సుమారుగా లక్ష కోట్ల రూపాయలకు సంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు ప్రకాశం, మార్కాపురంతో పాటు రాయలసీమ జిల్లాల్లో గ్లోబల్ హార్టికల్చర్ హబ్ పరిధిలోకి తీసుకొచ్చారని, ఈ జిల్లాల్లో హార్టికల్చర్ క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నారన్నారు. దీనిలోగవర్నమెంట్‌కిసంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు, ప్రైవేట్ సంస్థలకు సంబంధించిన ఇన్వెస్ట్మెంట్లు కూడా ఉన్నాయన్నారు. ఉద్యానవన శాఖ, జల వనరుల శాఖ, పంచాయతీరాజ్ శాఖ మరియు ఇతర అనుబంధ శాఖల సమన్వయంతో రాయలసీమ ప్రాంతాన్ని ప్రపంచ స్థాయి ఉద్యానవన కేంద్రంగా తీర్చి దిద్దాలని లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించడం జరిగింది అన్నారు. మొత్తం ఒక లక్ష కోట్ల పెట్టబడిలో ప్రభుత్వ పెట్టుబడి 40,000 కోట్ల రూపాయలు కాగా, అందులో ఉద్యానవన రంగం కింద హార్టికల్చర్ కి సంబంధించిన పనులు చేయించుకోవడానికి 14,906 కోట్లు, నీటిపారుదల మౌలిక సదుపాయాల కోసం (హెచ్ఎన్ఎస్ఎస్ కావచ్చు, కెనాల్ నెట్వర్క్, మోడర్నైజేషన్స్, డ్రిప్ ఇరిగేషన్) ఇరిగేషన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కి 20,844 కోట్లు, గ్రామీణ స్థాయి నుండి రోడ్లని బాగు చేయాలనే ఉద్దేశంతో రూరల్ రోడ్ డెవలప్‌మెంట్ వర్క్స్ కూడా సుమారుగా 4,562 కోట్ల రూపాయలుకేటాయించడం జరుగుతుందని, అన్నీ కలుపుకుంటే 40 వేల కోట్లు ప్రభుత్వ తరపు నుంచి (కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు) గౌరవ సీఎం గారి ఆదేశాల మేరకు ఈ యొక్క ‘గ్లోబల్ హార్టికల్చర్ హబ్’ అని ఒక ప్రాజెక్ట్ ప్రిపేర్ చేయడం జరిగిందని, దాన్ని అక్టోబర్ 2వ తేదీన ప్రారంభిస్తారన్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వం తరపు నుంచి 40 వేల కోట్లు ఇన్వెస్ట్మెంట్ చేసినప్పుడు, దానితో కలుపుకొని ప్రైవేట్ సంస్థలు, కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు అందరి దగ్గర నుంచి కూడా సుమారుగా 60 వేల కోట్లు ఇన్వెస్ట్మెంట్ వస్తుందని గవర్న మెంట్ దృష్టిలో ఉందన్నారు. ఇవి రెండూ కలుపు కున్నట్లయితే సుమారుగా లక్ష కోట్ల రూపాయల దాకా మొత్తం ఈ 10 జిల్లాల్లో అమలు చేయబో తున్నామన్నారు. అనంతపురం జిల్లాలో కూడా దీనికి సంబంధించి సుమారుగా 41 క్లస్టర్లలో, 32 మండలాల్లో ఎలిజిబుల్ క్లస్టర్లను ఎంపిక చేయడం జరిగిందని, ఇవి 338 ఆర్ఎస్కే ( ఆర్ఎస్‌కె ) పరిధిలో - మేజర్ గా హార్టికల్చర్ ఇంపార్టెంట్‌గా ఉన్న ఆర్ఎస్కేలను ఎంపిక చేసి, దాని నుంచి 41 క్లస్టర్లు చేయడం జరిగిందన్నారు. రాబోయే కాలంలో ఎల్.నినో లాంటి ఇబ్బందులు వచ్చినప్పుడు, క్లైమేట్ కి ఇబ్బంది లేకుండా పంటలు పండించే విధానం మీద దృష్టి పెడతామని, వాతావరణ మార్పులను తట్టుకునే నూతన ఉద్యాన పంటల విస్తీర్ణం పెంపు మరియు మార్కెట్ డిమాండ్ కు అనుగుణంగా పంటల వైవిద్దీకరణ కోసం 896 హెక్టార్లలో 369 కోట్ల రూపాయలు కేటాయించారని, ఇంకొక లక్ష హెక్టార్ల దాకా సుమారుగా 880 కోట్లతో సూక్ష్మ నీటిపారుదల మరియు ఫర్టిగేషన్ విస్తరణ కోసం కేటాయించారని, ఇవన్నీ కలుపుకున్నట్లయితే సుమారుగా 2,252 కోట్లకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, దీనికి సంబంధించిన పూర్తి వివరాలు, డిపిఆర్ లన్నీ కూడా ప్రిపేర్ చేయడం జరిగిందన్నారు. ఇందులో హార్టికల్చర్, ఎపిఎంఐపి ( ఏపీఎంఐపీ ), ఎపిసిఎన్ఎఫ్ (ఏపీసీఎంఎఫ్)ఈమూడింటిని అనుసంధానం చేసుకొని, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ సహకారాన్ని తీసుకొని, నీళ్లు సక్రమంగా ఇవ్వడానికి ఈ మూడు డిపార్ట్మెంట్లను కలుపుకొని ముందుకు తీసుకెళ్తామన్నారు. రాయలసీమలో పండిన పంటలని గ్లోబల్ మార్కెట్ కి తీసుకెళ్లాలి, అక్కడ మంచి రేటు రావాలి, మంచి ఆదాయం రావాలనే ఉద్దేశంతోనే ఈ ప్రణాళిక చేశారని, కాబట్టి జిల్లాల్లో ఉన్న హార్టికల్చర్ రైతులందరికీ దీనిపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి గారు నేటి నుంచి రాబోయే అక్టోబర్ 5 వరకు జిల్లా వ్యాప్తంగా ఉద్యాన రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారని, స్కూల్స్ ద్వారా “నా జిల్లా - నా పంట”, వ్యాసరూప పోటీలు, లోకల్ ఫ్రూట్స్ గురించి పిల్లలకు తెలియజేయడం, కాలేజీల్లో “హార్టికల్చర్ టెక్ ఛాలెంజ్” ద్వారా బజ్ క్రియేట్ చేయడం, సెప్టెంబర్ 29 నుండి 41 క్లస్టర్లలో రైతుల కోసం డెమోన్స్ట్రేషన్స్, ఫెర్టిగేషన్, ఫార్మ్ పాండ్స్ వంటి వాటిపై “తోట బడి” పాఠశాలల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహించడం, ఐ.అండ్.పిఆర్ డిపార్ట్మెంట్ ద్వారా ప్రచార రథం, కళాజాతాలు, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్స్ ద్వారా 60-90 సెకన్ల వీడియోల ద్వారా ప్రచారం చేయడం జరుగుతుందన్నారు. రైతులు డిమాండ్ ఆధారిత పంటలు సాగు చేసి, నాణ్యత పెంచి, గ్లోబల్ మార్కెట్‌ను అందిపుచ్చుకోవాలని, పంట దిగుబడితో పాటు నాణ్యతను పెంచడం ద్వారా రైతుల ఆదాయం పెంపొందుతుందని, ఈ విషయాన్ని ప్రతి రైతుకూ చేరవేయాలని కోరారు. ఈ ప్రెస్ మీట్ లో జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి, ఏపీఎమ్ఐపి పిడి రఘునాథరెడ్డి, ఇంచార్జి హార్టికల్చర్ జిల్లా అధికారి ధనుంజయ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమం : రజక సంఘం ఆధ్వర్యంలో ఘన నివాళులు



**అనంతపురం సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** అనంతపురం పట్టణంలోని రజకుల కుల సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 131వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాల్గొన్న వారు చాకలి ఐలమ్మ పోరాటాన్ని స్మరించుకున్నారు. తెలంగాణ ప్రాంతంలో రజకుల హక్కుల కోసం, భూమి కోసం, విముక్తి కోసం ఆమె చేసిన పోరాటాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. సాధారణ కుటుంబంలో జన్మించినప్పటికీ సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలిచి పోరాడిన మహిళగా ఐలమ్మను పేర్కొన్నారు. రజకుల సామాజిక హక్కులు, ఆత్మ గౌరవం కోసం ఆమె చేసిన పోరాటం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలిచిందని కార్యక్రమంలో మాట్లాడిన వారు తెలిపారు. ముఖ్యంగా మహిళగా పలు ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ పోరాటం కొనసాగించిన ఐలమ్మ చరిత్రను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆమె సేవలను స్మరించుకుంటూ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. రజకుల సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంఘం సభ్యులు ఐక్యంగా కృషి చేయాలని, ప్రభుత్వం రజకులకు అందించే అన్ని సంక్షేమ పథకాలను అందిపుచ్చుకోవాలని రాజీవ్ కాలనీ పంచాయితీకి చెందిన పరమేశ్వర్ మహిళా కన్వీనర్ శోభ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక చైతన్య సంఘం



జిల్లా అధ్యక్షులు మల్లేష్, ఏపీ రజక సంఘం జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి, ఎల్ఐసి సుధాకర్, బయ్యన్న, సుబ్రహ్మణ్యం, సోలార్ వేణు, రజక వృత్తిదారులు శ్రీనివాసులు, మల్లయ్య తదితర 50 మంది రజకులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయడమైనది.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు

### కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** కదిరి పట్టణం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కార్యాలయంలో 23వ వార్డుకు చెందిన 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి, కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కటిక షేక్ హస్నూ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన బాబా, రఫీక్, షాజహాన్, నౌషాద్, పీరా, రియాజ్, మస్తాన్, అషరఫ్ అలీ, భాష, ఇమ్రాన్, మహాభాష తదితరులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరినవారు కూటమిప్రభుత్వంచేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలోచేరుతున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీలసంక్షేమం, అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వంఅందిస్తున్న ప్రాధాన్యతను వారు స్వాగతించారు. కదిరి నియోజకవర్గంలో అన్నివర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకుసాగుతున్నామనిఎమ్మెల్యే కందికుంటవెంకటప్రసాద్ తెలిపారు.


## అంగన్వాడి నియామక పత్రం అందుకున్న మహిళలు, నాయకులకు సన్మానం..

**గుడిబండ సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** గుడిబండ మండల పరిధిలోని కొంకల్లు గ్రామానికి చెందిన అంగన్వాడి ఆయా నియామక పత్రం అందుకున్న ఓ మహిళ మడకశిర ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గుడిబండ మండలానికి చెందిన నాయకులకు ఆమె కుటుంబ సభ్యులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిబండ మండలం టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప సింగల్ విండో అధ్యక్షులు మద్దనకుంటప్ప గుడిబండ ఆసుపత్రి కమిటీ మాజీ చైర్మన్ న్యాయవాది శివకుమార్ గుడిబండ మండలం మైనార్టీ సెల్ అధ్యక్షులు షబ్బీర్ బూదిపల్లి జయరాం గుడిబండ ఎం జె పి పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ జగదీష్ కొంకల్లు రామాంజి. నరసింహప్ప కరికెర రవిస్వామి జెసిబి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.



## బెస్త నవీన్‌ను అభినందించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

**రామగిరి సెప్టెంబర్ 26 మనంన్యూస్ :** రామగిరి మండల పరిధిలోని పేరూరు గ్రామానికి చెందిన బెస్త జనార్దన్ కుమారుడు బెస్త నవీన్ మెడికల్ పీజీ ప్రవేశ పరీక్ష నందు జాతీయ స్థాయిలో 9వేల ర్యాంక్ తో ఉచిత ప్రవేశాన్ని సాధించిన సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత శనివారం వెంకటాపురంలోని తన నివాసంలో నవీన్ ఘనంగా అభినందించారు.



# రూ.4.47 కోట్లతో వేసిన రహదారి.. 20 రోజులకే తారు పరార్....లేచిపోయి ఛిద్రం



**–నాణ్యతా ప్రమాణాలు పాటించారా? పర్యవేక్షణ ఏ మేరకు జరిగింది? బాధ్యత ఎవరిదంటూ ప్రజల ప్రశ్న..?**

**గోరంట్ల, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** కోట్లాది రూపాయల ప్రజాధనం వెచ్చించి నిర్మించిన రహదారి.. కనీసం నెల రోజులు కూడా పూర్తికాకముందే దెబ్బతినడం ఇప్పుడు గోరంట్ల మండలంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. రూ.4.47 కోట్ల వ్యయంతో నిర్మించిన బీటీ రహదారి కేవలం 20 రోజులకే తారు లేచిపోయి ఛిద్రమవడంతో అసలు పనులు ఏ స్థాయి నాణ్యతతో చేపట్టారనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రహదారి నిర్మాణ సమయంలో నాణ్యతా ప్రమాణాలు పాటించారా? తారు పొర మందాన్ని అధికారులు పరిశీలించారా? పనులు పూర్తయిన తర్వాత నాణ్యతను తనిఖీ చేశారా? అన్న సందేహాలను స్థానికులు వ్యక్తం చేస్తున్నారు.గోరంట్ల మండలంలోని గోరంట్ల--కదిరి ప్రధాన రహదారి నుంచి కొలిమిపల్లి వరకు సుమారు 11 కిలోమీటర్ల మేర ఈ రహదారిని నిర్మించారు. ఈ రహదారితో ఎముకలగుట్లపల్లి, పెట్లకుంటపల్లి, ఉగ్రంపల్లి, బాచన్నపల్లి, వానవోలు, గుంటిపల్లి తండా, కొలిమిపల్లి తదితర గ్రామాల ప్రజలకు రాకపోకల ఇబ్బందులు తొలగుతాయని భావించారు. అయితే నిర్మాణం పూర్తయి ఇరవై రోజులు కూడా గడవకముందే రహదారిపై తారు పొర లేచిపోవడంతో ప్రజల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.శుక్రవారం ఉదయం బోరు వాహనం రహదారిపై వెళ్లిన సమయంలో ఒకవైపు తారు లేచిపోయి రహదారి దెబ్బతిన్నట్లు స్థానికులు చెబుతున్నారు. సాధారణంగా వాహనాల రాకపోకలను తట్టుకోవాల్సిన బీటీ రహదారి ఇంత తక్కువ వ్యవధిలోనే దెబ్బతినడానికి కారణమేంటి? అన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. తారు పొర పలుచగా ఉండటమే కారణమా? నిర్మాణంలో ఉపయోగించిన పదార్థాల నాణ్యతపై ఏమైనా లోపాలున్నాయా? లేక రహదారి నిర్మాణానికి ముందు, తర్వాత చేపట్టాల్సిన నాణ్యతా తనిఖీల్లో నిర్లక్ష్యం జరిగిందా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.గతంలో ఇదే మార్గంలో నిర్మించిన బీటీ రహదారి సుమారు 20 ఏళ్లపాటు నాణ్యతగా ఉందని స్థానికులు చెబుతున్నారు. అలాంటప్పుడు ఇప్పుడు రూ.4.47 కోట్లు వెచ్చించిన రహదారి కేవలం 20 రోజులకే దెబ్బతినడంపై సమగ్ర పరిశీలన అవసరమని వారు కోరుతున్నారు.ప్రభుత్వ నిధులతో చేపట్టిన పనుల్లో నాణ్యతను నిర్ధారించాల్సిన బాధ్యత ఎవరిది? రహదారి నిర్మాణాన్ని చేపట్టిన గుత్తేదారు నాణ్యతా ప్రమాణాలను పూర్తిగా పాటించారా? పనులను పర్యవేక్షించిన అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేశారా? నాణ్యతా పరీక్షలు నిర్వహించారా? అన్న ప్రశ్నలకు సంబంధిత అధికారులు, గుత్తేదారు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన పరిస్థితి ఏర్పడింది.రూ.4.47 కోట్ల పనిలో లోపం ఉంటే దాన్ని ఎవరు గుర్తించాలి? ప్రజాధనం వెచ్చించిన రహదారి 20 రోజులకే దెబ్బతింటే బాధ్యత ఎవరు వహించాలి? అనే ప్రశ్నలకు అధికారులు సమాధానం చెప్పాలని స్థానికులు కోరుతున్నారు. కేవలం దెబ్బతిన్న ప్రాంతాన్ని మరమ్మతు చేయడం కాకుండా, మొత్తం రహదారి నిర్మాణ నాణ్యతను పరిశీలించి వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.ఈ విషయంపై పంచాయతీరాజ్ శాఖ డీఈఈ తిరుమలరెడ్డిని మీడియా వివరణ కోరగా, రహదారి నాణ్యతపై ప్రజల నుంచి ఫిర్యాదు అందిందని, పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఇక గుత్తేదారు ఏమంటారు? పనుల పర్యవేక్షణ చేసిన అధికారులు ఏం చెబుతారు? రూ.4.47 కోట్ల పనిలో నాణ్యతా లోపం ఉంటే బాధ్యులపై చర్యలు ఉంటాయా? లేక రహదారికి మరమ్మతులు చేసి వ్యవహారాన్ని ముగిస్తారా? అన్నది వేచి చూడాల్సిందే.

# పుట్టపర్తిలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

**–అంగన్వాడీ కేంద్రాల్లో పండించిన కూరగాయలు, ఆకుకూరలు పరిశీలించిన ప్రముఖులు**
**– విశిష్ట సేవలందించిన కార్యకర్తలకు ఘన సన్మానం**

**పుట్టపర్తి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, తల్లులు--శిశువుల సంక్షేమంలో అంగన్వాడీ కేంద్రాల సేవలు కీలకమని పలువురు పేర్కొన్నారు. అంగన్వాడీ వ్యవస్థ ద్వారా అందుతున్న సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడంతో పాటు, కేంద్రాల్లో చేపడుతున్న వినూత్న కార్యక్రమాలను ప్రోత్సహించే ఉద్దేశంతో పుట్టపర్తి సాయి ఆరామం ఆవరణలో శనివారం అంగన్వాడీ ఉత్సవాన్ని నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా పీడీ ఆదేశాల మేరకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ. శ్యాంప్రసాద్ పాల్గొని అంగన్వాడీ శాఖ ఏర్పాటు చేసిన ప్రదర్శనశాలను సందర్శించారు. అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందిస్తున్న సేవలు, పోషకాహారానికి సంబంధించిన అంశాలను వారు పరిశీలించారు.
అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పండించిన కూరగాయలు, ఆకుకూరలను ప్రదర్శనలో ఉంచగా వాటిని పరిశీలించిన ప్రముఖులు సంతోషం వ్యక్తం చేశారు. స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలను వినియోగించడం ద్వారా చిన్నారులకు పౌష్టికాహారం అందించేందుకు చేపడుతున్న చర్యలను వారు అభినందించారు.అలాగే



జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలకు సరఫరా చేసిన ప్లేట్లు, గ్లాసుల నాణ్యతను పరిశీలించారు. చిన్నారులకు అందించే ఆహారం, తాగునీటి వినియోగానికి సంబంధించిన సామగ్రి నాణ్యంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తూ విశిష్ట సేవలు అందిస్తున్న కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. శాలువాలు కప్పి అభినందనలు తెలిపారు. చిన్నారుల సంరక్షణ, పోషకాహారం, ప్రాథమిక విద్య, గర్భిణులు--బాలింతలకు అందించే సేవల్లో అంగన్వాడీ కార్యకర్తల పాత్రను ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి సీడీపీవో ఈ. జయంతి, పుట్టపర్తి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అయ్యగారి రజిత, అంగన్వాడీ కార్యకర్తలు, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కార్యక్రమంలో పేర్కొన్నారు.

# ఉపాధ్యాయ భవన నిర్మాణంపై ఎమ్మెల్యే అమిలినేని హామీ

**కుందుర్పి సెప్టెంబర్ 26, మనం న్యూస్ :** ఉపాధ్యాయ భవన నిర్మాణం పైన కళ్యాణ దుర్గం ఎమ్మెల్యే, అమిలినేని, సురేంద్రబాబు ఉపాధ్యాయులుకు హామీ ఇచ్చారు. మండల కేంద్రమైన కుందుర్పిలో గ్రామదేవత హరితగిరి ప్రదర్శనకు హాజరై తిరిగి వెళ్తున్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని ,సురేంద్రబాబు వారిని అప్పిలేపల్లి గ్రామ సమీపంలో శనివారం ఉపాధ్యాయులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కళ్యాణదుర్గంలో ఉపాధ్యాయ భవన నిర్మాణం, అలాగే మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన అంశాలపై ఉపాధ్యాయులు ఎమ్మెల్యే వారితో చర్చించారు. ఉపాధ్యాయ భవనానికి సంబంధించి ఆర్డీవో అధికారి వసంత బాబుతో కలిసి స్థలాన్ని ఎంపిక చేస్తే, త్వరితగతిన భవన నిర్మాణ పనులను ప్రారంభిస్తామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు వారు హామీ ఇచ్చారు.ఈ ఎమ్మెల్యే వారి హామీపై ఉపాధ్యాయులు ఆనందం వ్యక్తం చేస్తూ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.సి, తిమ్మప్ప,బొమ్మయ్య, రవికుమార్, ఉపేంద్ర,, శీనా, రేవన్న, రాజా, లోకేష్, గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులకు భూమి పూజ.



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 26.** హిందూపురం శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని నూతనంగా ఏర్పడిన 28 వ వార్డు ఎస్. సడ్లపల్లి ఎన్టీఆర్ కాలనీలో రూ.5 లక్షల నిధులతో డ్రైనేజీ పనులకు శనివారం భూమి పూజ చేయడం జరిగింది.హిందూపురం లెజెండ్ నందమూరి బాలకృష్ణ నాయకత్వంలో భారీ నిధులతో ప్రతి వార్డులోనూ అభివృద్ధి పనులు శరవేగంగా అభివృద్ధికి పెద్ద పీఠం వేస్తూ కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ వ్యక్తిగత కార్య దర్శులు డాక్టర్ సురేంద్ర, బాలాజీ ,మాజీ మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ ,టౌన్ ప్రెసిడెంట్ వెంకటేష్ ,మండల కన్వీనర్ రాము,మాజీ కౌన్సిలర్ సతీష్ ,చంద్రమౌళి, సడ్లపల్లి టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ ఆర్.సునీతవెంకటేష్ రెడ్డి,గోపాల్,లింగారెడ్డి, నారాయణప్ప, చంద్రశేఖర్ రెడ్డి, బసప్ప ,హనుమరెడ్డి ,రామప్ప, వెంకటనారాయణ, కిష్టప్ప,డీలర్ వెంకటేష్ రెడ్డి, రవి మరియు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఉధృతమైన భూ హక్కుల పోరాటం

**– 33 మంది ఎస్సీ మాదిగ రైతులకు న్యాయం జరిగే వరకు సోలార్ పనులు అడ్డుకుంటాం**

**నార్పల : సెప్టెంబర్ 26:** మనం న్యూస్ : మండల కేంద్రంలోని గ్రామ రెవెన్యూ సర్వే నంబర్ 29లో ఉన్న ఆంజనేయస్వామి మాన్యం భూముల విషయంలో ఎస్సీ మాదిగ రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ శింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ రంగాపురం పుల్లప్ప ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చిన్న ఆంజనేయులు పాల్గొని రైతులకు మద్దతు తెలిపారు. 1972సంవత్సరం నుంచి ఆంజనేయస్వామి మాన్యం భూములను 33మంది దళిత పేద ప్రజలు సాగు చేసుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని రైతులు తెలిపారు. అప్పటి నుంచి ఇప్పటివరకు భూములకు




సంబంధించిన సిస్తులు, పన్నులు చెల్లిస్తూ, సాగు చేసుకుంటూ వస్తున్నామని, అదే సమయంలో స్వామివారి ఆలయంలో ధూప, దీప, నైవేద్య కార్యక్రమాలకు కూడా తమ వంతు సహకారం అందిస్తూ వచ్చామని పేర్కొన్నారు. తమతో ఎటువంటి సంప్రదింపులు జరపకుండా, తమకు ఎలాంటి న్యాయబద్ధమైన హక్కులు, పునరావాసం కల్పించకుండా మెగా సోలార్ ప్రాజెక్టు పనులు చేపట్టడాన్ని రైతులు తీవ్రంగా వ్యతిరేకించారు. తమ అనుమతి లేకుండా, తమ నుంచి ఎలాంటి సంతకాలు తీసుకోకుండా భూముల్లో సోలార్ పనులు చేపట్టడంపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన 33 మంది ఎస్సీ మాదిగ రైతుల జీవనాధారమైన భూములను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని, తమకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం, దేవాదాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించాలని డిమాండ్ చేశారు. 33 మంది ఎస్సీ మాదిగ రైతులకు ఒక్కొక్కరికి కనీసం ఎకరన్నర చొప్పున ప్రత్యామ్నాయ భూమి కల్పించి, న్యాయబద్ధమైన పునరావాసం కల్పించే వరకు సోలార్ ప్రాజెక్టు పనులను అడ్డుకుంటామని రైతులు స్పష్టం చేశారు. సంఘటన స్థలానికి నియోజకవర్గ సీఐ రాగిరి రామయ్య, మండల ఎస్సై సాగర్ చేరుకుని మెగా సోలార్ ప్రాజెక్టు వారిని మరియు దళిత రైతులతో న్యాయపరమైన చర్చలు జరిపి ఐదు రోజులలోగా నిర్వాసితులకు భూములు కల్పించాలని మండల తహసిల్దార్ కే అరుణకుమారికి సూచించారు. దీనికి సంతోష పడి నిర్వాసితులు తమకు తోడుగా నిలిచి న్యాయం చేసినందుకు తహసిల్దార్, సిఐ, ఎస్ఐ, పోలీసు బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు, నియోజకవర్గ ఇన్చార్జ్ రంగాపురం పుల్లప్ప, సిపిఐ మండల అధ్యక్షులు గంగాధర్, కార్యదర్శి సుధాకర్, దళిత క్రైస్తవ మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు నారాయణస్వామి అలియాస్ చిట్టి, కేశేపల్లి ధన ఆంజనేయులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ విగ్రహానికి రంగులు వేయించిన ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి




**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 26.** హిందూపురం పట్టణంలోని ఎంజీఎం మైదానం వద్ద ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కమల్ భాష ఈనెల 28వ తేదీన భగత్ సింగ్ 119వ జయంతిని పురస్కరించుకొని విగ్రహానికి నూతనంగా రంగులు వేయించి 28వ తేదీన పెద్ద ఎత్తున అఖిల భారత యువజన సమైక్య (ఏఐవైఎఫ్) ఆల్ ఇండియా యూత్ ఫెడరేషన్ హిందూపురం సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ 119 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. కమల్ భాష ని అభినందించిన సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ మరియు కార్యవర్గ సభ్యుడు నౌషాద్ యువత భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు రావాలని భగత్ సింగ్ దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన కృషి మరువలేనిదని అలాంటి భగత్ సింగ్ స్ఫూర్తితో యువత ముందుకు నడవాలని తెలిపారు. ఏఐవైఎఫ్ భగత్ సింగ్ అడుగుజాడలో ముందుకు సాగుతుండడం చాలా అభినందించాల్సినటువంటి విషయం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అన్వర్, జుబేర్ తదితరులు పాల్గొన్నారు.

# బాలల భవిష్యత్తుకు అంగన్వాడీలే తొలి బాట

**– పుట్టపర్తిలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవాలు..**
**కార్యకర్తలు, ఆయాలకు సన్మానం**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 26 మనం న్యూస్:** బాలల ఆరోగ్యం, ఎదుగుదల, మేధో వికాసానికి పునాది వేసే అంగన్వాడీ కేంద్రాల సేవలను మరింత విస్తృతం చేయడమే లక్ష్యంగా అంగన్వాడీ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా శిశు సంక్షేమ ప్రాజెక్టు అధికారిణి కటారి ప్రమీల తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి ఆదేశాల మేరకు పుట్టపర్తి మండలం బైపాస్ రోడ్డులోని అంగన్వాడీ కేంద్రంలో పుట్టపర్తి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అయ్యగారి రజిత ఆధ్వర్యంలో అంగన్వాడీ ఉత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కటారి ప్రమీల మాట్లాడుతూ సెప్టెంబర్ 25 నుంచి అక్టోబర్ 7వ తేదీ వరకు అంగన్వాడీ ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులకు విశేష సేవలు అందిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలను సత్కరించడం ద్వారా వారి సేవలను గుర్తించి ప్రోత్సహిస్తున్నామన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన వసతులు, సామగ్రిని గుర్తించి ప్రభుత్వానికి నివేదించేందుకు అంగన్వాడీ నిర్వహణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన మహిళలకు ప్రధానమంత్రి మాతృ వందన యోజన పథకం ద్వారా ప్రయోజనం కల్పించేందుకు అవసరమైన దరఖాస్తులను చేయిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. మాజీ కౌన్సిలర్ లక్ష్మణరావు మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలను ఎట్టి పరిస్థితుల్లోనూ తక్కువగా అంచనా వేయరాదన్నారు. చిన్నారుల ఎదుగుదలతో పాటు వారి మేధో వికాసాన్ని గుర్తిస్తూ సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కార్యకర్తలు కృషి చేస్తున్నారని కొనియాడారు. బీజేపీ పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే ప్రతి చిన్నారి, వారి తల్లులకు నిరంతరం సేవలందిస్తున్న కార్యకర్తలను సత్కరించడం సంతోషంగా ఉందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు కార్యకర్తల్లో మరింత ఉత్సాహాన్ని నింపడంతో పాటు సేవా దృక్పథాన్ని పెంపొందిస్తాయని తెలిపారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు సాయి కళ, సులోచనతో పాటు అంగన్వాడీ ఆయాను శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించారు.కార్యక్రమంలో పుట్టపర్తి ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు అయ్యగారి రజిత, బీజేపీ పట్టణ అధ్యక్షుడు కళ్యాణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్. కొండమరాజు, జిల్లా ధార్మిక విభాగం కన్వీనర్ బాలగంగాధర్, జిల్లా కార్యదర్శి కుసుమ జయరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి నారాయణ, జిల్లా ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ నాయక్, జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు గంగిశెట్టి రవి, జిల్లా యువ మోర్చా ఉపాధ్యక్షురాలు సాయి సింధు, జిల్లా యువ మోర్చా న్యాయ విభాగం కన్వీనర్ నాగార్జున, అంగన్వాడీ స్థాయి లబ్ధిదారులు పాల్గొన్నారు.





## దోచే దాచుకునే వారిని చూసాం.. కానీ సేవచేసే పాలకుడిని నిన్నే చూస్తున్నాం

**–అమిలినేని మీ సేవలు అమోఘమని ప్రశంసలు.**
**– అన్నసంతర్పణకు అమిలినేని, రూ,25,000లు నగదు అందజేత.**
**– కుందుర్పమ్మ ఆలయ ప్రహరీ గోడలును నిర్మిస్తానని ఎమ్మెల్యే హామీ**

**కుందుర్పి సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** నాడు దోచే దాచుకొనే పదవి పొందిన పాలకులును చూసామని, కానీ నేడు నిజమైన ప్రజలకు సేవ చేసే పదవి పొందిన పాలకుడిని అమిలినేని, సురేంద్రబాబును నిన్నే తాము చూస్తున్నామని, మీరు ఇతరులకు ఆదర్శం స్ఫూర్తిని మీ సేవలు అమోఘమని ప్రముఖులు, పర్యావరణ ప్రేమికుడు లెనిన్ బాబు, గ్రామ ప్రజలు ప్రశంసల వర్షం కురిపించారు. శనివారం కుందుర్పి గ్రామంలో పౌర్ణమి సందర్భంగా 11వ, హరిత పర్వత ప్రదక్షణ కార్యక్రమంను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. తొలత ఆదిశక్తి పరాశక్తి, కుందర్పమ్మ, హరిహరేశ్వరుడ, నామస్మరణలతో ఆలయం భక్తులచే దద్దరిల్లింది. అనంతరం గ్రామ దేవత ఆలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో ఎమ్మెల్యే అమిలినేని మాట్లాడారు. ఈ గిరి ప్రదక్షణ కార్యక్రమానికి విచ్చేసిన భక్తాదులకు అన్నసంతర్పణ కార్యక్రమం కొనసాగించడానికి అమిలి నేని సురేంద్రబాబు 25 ,000రూపాయలు నగదు అందజేసి తన ఉదాహరణ స్వభావాన్ని చాటుకొన్నారు. అదేవిధంగా కుందుర్పమ్మ, కనకదుర్గమ్మ ఆలయాలకు ప్రహరీ గోడ నిర్మాణానికి తన సొంత నిధులతో స్వచ్ఛందంగా పనులు చేస్తానని గ్రామస్తులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కుందుర్పి గిరపైన స్వయంభూవుగా వెలిసిన కుందుర్పమ్మకు భక్తులు ఎక్కడానికి మెట్లు శిథిలా వ్యవస్థకు చేరాయి అన్నారు. ఈ మెట్లను పునరుద్ధరణకు అధికారులచే పరిశీలించి ఎస్టిమేట్ వేయించి ప్రతిపాదనసులం జిల్లా కలెక్టర్కు కు నివేదిస్తా మన్నారు. కళ్యాణదుర్గం శాసనసభ్యులు, అమిలి నేని,సురేంద్ర బాబుకు ప్రజలు , ప్రముఖులు పూలమాలలు వేసి దృశ్యాలు కప్పి ఘనంగా సత్కరించారు. అదేవిధంగా అమిలినేని, గ్రామ దేవత చల్లని దీవెనలుతో చల్లగా ఉండేలా చూడాలని ఆయనను ఆయు ఆరోగ్యంగా ఉండేలా చూడాలని దేవతామూర్తిలుని ప్రముఖులు గ్రామస్తులు ఆకాంక్షించారు కుందుర్పి ప్రధాన రహదారిలో మురుగునీరును ప్రభుత్వ వైద్యశాలలో పలువురు వ్యక్తులు విడిస్తూ అపరిశుభ్రత కలిగిస్తున్నారన్నారు. ఈ మురుగునీరు ఆసుపత్రిలో ప్రవేశించకుండా నియంత్రణ చర్యలు తీసుకోవాలని కుందుర్పి గ్రామ కార్యదర్శి ఎల్లక్క అధికారిని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వేసిన బోరుకు సింగల్ ఫేస్ మోటార్ వేసి ఈరోజే నీ సరఫరా చేయాలని వైద్యాధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కుందుర్పమ్మ ,కనకదుర్గమ్మ ఆలయాలను సందర్శించి తమను చల్లగా దీవించాలని అమ్మవారి అనుగ్రహం పొందారు. గ్రామదేవత జాతర నిర్వహించడానికి ఎమ్మెల్యే గ్రామస్తులకు రూ,3 లక్షల ఆర్థిక వితరణ చేయడంతో ఆయనకు ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. డయాబెటిస్ వ్యాధితో బాధపడుతున్న చాకలి బీమాప్ప వారి పిల్లవాడును ఎమ్మెల్యే తిలకించి ఇతనికి ప్రత్యేక వైద్యం అందించేలా తానే ఆ ఖర్చును భరిస్తానని బాధితులకు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో భక్తాదులు విరివిగా పాల్గొన్నారు.



# వరుస దొంగతనాలతో ప్రజల్లో ఆందోళన

**– మహిళలు, వృద్ధులే లక్ష్యంగా దాడులు..**
**– ప్రజలు అప్రమత్యంగా ఉండాలి పోలీసుల హెచ్చరిక...**

**నల్లచెరువు సెప్టెంబర్ 26 మనం న్యూస్:** మండల కేంద్రంతో పాటు పరిసర గ్రామాల్లో వరుసగా చోటుచేసుకుంటున్న దొంగతనాలు, దాడులతో ప్రజల్లో ఆందోళన నెలకొంది.ముఖ్యంగా మహిళలు, వృద్ధులను లక్ష్యంగా చేసుకుని దుండగులు దోపిడీలకు పాల్పడుతున్న ఘటనలు భయాందోళనకు గురిచేస్తున్నాయి.శనివారం మండల పరిధిలోని రాగన్నగారిపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ సుమతిపై అదే బస్టాఫ్ సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేసి, ఆమె కంట్లో కారం పొడి చల్లి మెడలో ఉన్న బంగారు చైన్‌ను లాక్కెళ్లిన ఘటన మండల వ్యాప్తంగా కలకలం రేపింది.అనుకోని విధంగా దాడి చేసి చైన్ అపహరించడంతో బాధితురాలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అదేవిధంగా మండల కేంద్రంలోని నల్లగుట్ట వీధిలో ఇటీవల ఓ వృద్ధురాలి ముఖంపై యాసిడ్ వంటి పదార్థం చల్లి, ఆమె చెవిలో ఉన్న కమ్మలను లాక్కెళ్లిన ఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. వృద్ధురాలిపై ఇంతటి దారుణానికి పాల్పడటంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మరోవైపు మండలంలోని మరో ప్రాంతంలో చిన్న దుకాణంలో చిల్లర నగదు చోరీ జరిగినట్లు సమాచారం. వరుసగా చోటుచేసుకుంటున్న ఈ ఘటనలతో వ్యాపారులు, మహిళలు, వృద్ధులు అప్రమత్తంగా ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఒకవైపు దాడులు చేసి బంగారు ఆభరణాలు అపహరించడం, మరోవైపు దుకాణాల్లో చోరీలు జరగడంతో దొంగతనాల నియంత్రణపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, వీధుల్లో రాత్రివేళ గస్తీ పెంచడంతో పాటు అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వరుస ఘటనలపై పోలీసులు దృష్టి సారించి, నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ముఖ్యంగా మహిళలు, వృద్ధులు ఒంటరిగా వెళ్లే సమయంలో అప్రమత్తంగా ఉండాలని స్థానికులు సూచిస్తున్నారు.



**ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: పోలీసుల విజ్ఞప్తి..**

ప్రజలు విలువైన బంగారు ఆభరణాలతో ఒంటరిగా ప్రయాణించేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు ఒంటరిగా వెళ్లే సమయంలో పరిచయం లేని వ్యక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. గుర్తుతెలియని వ్యక్తులు అనుమానాస్పదంగా వెంబడిస్తే వెంటనే సమీపంలోని జనసంచారం ఉన్న ప్రాంతానికి వెళ్లాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బంగారు ఆభరణాలను బహిరంగంగా ప్రదర్శించకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు.ఒంటరిగా ప్రయాణించే మహిళలు,వృద్ధులు వీలైనంత వరకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లాలని సూచిస్తున్నారు.దుకాణాల్లో రాత్రివేళ నగదు, విలువైన వస్తువులను ఉంచకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. దొంగతనం లేదా దాడి జరిగిన వెంటనే సంఘటన స్థలాన్ని మార్చకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని సూచిస్తున్నారు.

## పదో తరగతి ఫలితాలే లక్ష్యం.. ఇప్పటి నుంచే పక్కా ప్రణాళిక

**–పాలసముద్రం జడ్పీ ఉన్నత పాఠశాలలో 'మిషన్ మార్చ్' కార్యక్రమాన్ని పరిశీలించిన జిల్లా పరీక్షల విభాగం అధికారి లాజర్**

**గోరంట్ల, సెప్టెంబర్ 26 మనం న్యూస్:** పదో తరగతి విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాన్ని పెంచి, మెరుగైన ఫలితాలు సాధించే దిశగా విద్యాశాఖ చేపడుతున్న ప్రత్యేక కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా గోరంట్ల మండలం పాలసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న 'మిషన్ మార్చ్' కార్యక్రమం పనితీరును జిల్లా పరీక్షల విభాగం అధికారి లాజర్ శుక్రవారం పరిశీలించారు. పాఠశాలను తనిఖీ చేసిన ఆయన పదో తరగతి విద్యార్థులతో నేరుగా మాట్లాడి, వివిధ సబ్జెక్టులకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడిగారు. విద్యార్థులు ప్రశ్నలకు ఏ విధంగా సమాధానాలు ఇస్తున్నారు, పాఠ్యాంశాలను ఎంతవరకు అర్థం చేసుకున్నారు, వారి అభ్యసన స్థాయి ఏ మేరకు ఉంది అనే అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థుల నుంచి వచ్చిన సమాధానాలు, వారి స్పందనపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పదో తరగతి పరీక్షలు విద్యార్థుల విద్యా ప్రగతిలో కీలక దశ అని పేర్కొంటూ, ఇప్పటి నుంచే క్రమశిక్షణతో చదివి, ప్రతి పాఠ్యాంశంపై పూర్తి అవగాహన పెంచుకోవాలని విద్యార్థులకు సూచించారు. గత ఏడాది సాధించిన ఫలితాలను అధిగమించేలా ఈ విద్యా సంవత్సరంలో మరింత మెరుగైన ఉత్తీర్ణత శాతం సాధించేందుకు విద్యార్థులు పట్టుదలతో కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థి విద్యా స్థాయిని ప్రత్యేకంగా గుర్తించి, వెనుకబడిన విద్యార్థులపై మరింత శ్రద్ధ చూపాలని సూచించారు. విద్యార్థుల సందేహాలను ఎప్పటికప్పుడు నివృత్తి చేస్తూ, పరీక్షలపై అవగాహన కల్పించడంతో పాటు, ఉత్తమ ఫలితాల సాధనకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని తెలిపారు. పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువును మధ్యలో నిలిపివేసిన వారికి కూడా విద్యను కొనసాగించే అవకాశం ఉందని లాజర్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం ద్వారా ప్రవేశాలు ప్రారంభమైనందున, అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యను కొనసాగించాలని సూచించారు.







## అభయాంజనేయ స్వామి, విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే

**– పాల్గొన్న గ్రామ ప్రజలు, స్థానిక టీడీపీ నేతలు**

**కదిరి, సెప్టెంబర్26మనంన్యూస్:–** పందులకుంట గ్రామంలో నిర్వహించిన శ్రీ మహా గణపతి ప్రతిష్టాపన, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ వల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ముఖ్యఅతిథిగా శనివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, పాడిపంటలు సమృద్ధిగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. ఎమ్మెల్యేకి పందులకుంట గ్రామస్తులు, మహిళలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. గ్రామస్తుల ఆత్మీయతకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చక్రవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, చేనేత మగ్గంపై ప్రత్యేకంగా కందికుంట వెంకటప్రసాద్ చిత్రాన్ని అల్లిన అందమైన శాలువాతో ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. గ్రామస్తులు, భక్తులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోల్డెన్ బేకరీ 2వ బ్రాంచ్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కందికుంట

**కదిరి, సెప్టెంబర్26మనంన్యూస్:–**కదిరి పట్టణం సైదాపురం రోడ్డులో విశాల్ మార్ట్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన గోల్డెన్ బేకరీ 2వ బ్రాంచ్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రారంభోత్సవ రోజు హాజరు కాలేకపోయిన నేపథ్యంలో శనివారం కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ బేకరీని సందర్శించారు. ఈ సందర్భంగా



నిర్వాహకులను అభినందించి, బేకరీ 2వ బ్రాంచ్ ఏర్పాటు చేసినందుకు శుభాకాంక్షలు తెలిపారు. వ్యాపారం విజయవంతంగా కొనసాగి మరింత అభివృద్ధి చెందాలని, ప్రజల ఆదరణ పొందాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బేకరీ నిర్వాహకులు, కుటుంబ సభ్యులు, స్థానిక వ్యాపారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సోగరాళ్ల అభయాంజనేయుని సన్నిధిలో భక్తి పారవశ్యం

**–భజనలతో మార్మోగిన ఆలయ ప్రాంగణం.. భక్తులతో కిక్కిరిసిన సోగరాళ్ల**

**గోరంట్ల, సెప్టెంబర్ 26 మనం న్యూస్:** శనివారం పౌర్ణమి సందర్భంగా సోగరాళ్ల అభయాంజనేయ స్వామి సన్నిధి భక్తి పరిమళాలతో విరాజిల్లింది. స్వామివారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగగా.. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, విశేష అలంకరణలతో ఆంజనేయుని సన్నిధి ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని మొక్కులు



చెల్లించుకోవడంతో సోగరాళ్ల ప్రాంతమంతా భక్తి భావంతో పులకించింది. గోరంట్ల మండల పరిధిలోని యర్రయ్యగారిపల్లి గ్రామ సమీపంలోని సోగరాళ్ల వద్ద వెలసిన శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పౌర్ణమిని పురస్కరించుకుని స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు, విశేష అలంకరణలు నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి వందలాది మంది భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో భజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆంజనేయ స్వామి నామస్మరణ, భజనలతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. ప్రతి పౌర్ణమి రోజున ఆలయంలో భజన కార్యక్రమం నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోంది. ఈ సందర్భంగా యర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన కుట్టాగుళ్ల రఘునాథ్‌రెడ్డి, సుజాతమ్మ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పరిసర గ్రామాల నుంచి తరలివచ్చిన వందలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సోగరాళ్ల శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలనుకునే భక్తులు ముందుకు రావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. స్వామివారి సేవలో భాగస్వాములు కావాలనుకునే భక్తులు, దాతలు యర్రయ్యగారిపల్లి గ్రామానికి చెందిన రామిరెడ్డిని 89853 45248 నంబర్‌లో సంప్రదించవచ్చని ఆలయ సభ్యులు తెలిపారు. భక్తుల సహకారంతో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేయడంతో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని వారు పేర్కొన్నారు.

## సోషల్ వర్కర్ సయ్యద్ మహమ్మద్ రఫీ మానవత్వం



**– గాయపడిన వ్యక్తిని ఆసుపత్రిలో చేర్పించిన వైనం**

**గుంతకల్లు, సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** సోషల్ వర్కర్ సయ్యద్ మహమ్మద్ రఫీ మానవత్వం చాటుకున్నారు. శుక్రవారం ఆలూరు రోడ్ లో మోటర్ బైక్ ప్రమాదం గురైన తరుణ్ అన్న వ్యక్తిని వెంటనే ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి ప్రాణాలు కాపాడారు దీంతో ఆయన తన మనత్వాన్ని చాటుకున్నారు. గతంలో ప్రమాదం గురైన ఎంతోమందినైనా కాపాడారు.

## ఎర్రగుంట్లపల్లి బీటీ రోడ్డు ప్రారంభించిన ఎమ్మెల్యే కందికుంట

**– పాల్గొన్న టీడీపీ పట్టణ నేతలు, గ్రామ కార్యకర్తలు**

**కదిరి, సెప్టెంబర్26మనంన్యూస్:–**కదిరి పట్టణంలోని 35వ వార్డు ఎర్రగుంట్లపల్లిలో రూ. 1.24 కోట్ల వ్యయంతో నిర్మించిన నూతన బీటీ రోడ్డును కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఎర్రగుంట్లపల్లి ప్రాంతంలోని రహదారి సమస్యను పట్టించుకోకుండా అభివృద్ధిని నిర్లక్ష్యం చేశారని విమర్శించారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో అప్పటి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. ఎవరిపై వివక్ష లేకుండా, ప్రాంతం--కులం--మతం చూడకుండా ప్రతి ప్రాంతాన్ని సమానంగా అభివృద్ధి చేయడమే కూటమి ప్రభుత్వ విధానం అని స్పష్టం చేశారు. అదేవిధంగా కదిరి పట్టణంలో రోడ్డు విస్తరణ కార్యక్రమం జరగడం ఖాయమని, ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధి కార్యక్రమాలకు భయపడేది లేదని ఎమ్మెల్యే గారు స్పష్టం చేశారు. ప్రజల దీర్ఘకాలిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇక్బాల్ రోడ్డు, చౌక్ ప్రాంతం, తేరు వీధి తదితర ప్రధాన ప్రాంతాల్లో రోడ్డు విస్తరణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ చేపడతామని తెలిపారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి ౹ఖుఅ౹ యాకక్విసిషన్ యాక్ట్ ప్రకారం చట్టబద్ధంగా



పరిహారం చెల్లించే విధంగా చర్యలు తీసుకుని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఎన్నికలు వస్తున్నాయని అభివృద్ధిని ఆపేది లేదు.. ప్రజల భవిష్యత్తు కోసం అవసరమైన పనులను పూర్తి చేసి తీరుతాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కూటమి అభ్యర్థులను గెలిపించి, కదిరి పట్టణం మరియు నియోజకవర్గ అభివృద్ధిని మరింత ముందుకు తీసుకెళ్తామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో స్వచ్ఛంద్ర మహిళా కమిషన్ సభ్యులు పర్వీన్ భాను,కొమ్మునేని గంగయ్య నాయుడు, ఆల్ఫాముస్తఫా,రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### స్థానిక సంస్థల్లో గెలుపు మాదే అంటున్న

## వైసిపి వాస్తవాలు మాట్లాడితే బురద చల్లడమా?

**– మాది హీరోయిజం కాదు ప్రజా బలం**
**–చేతనైతే రైతుల పంటలు ఎండిపోకుండా కాలువ నీరు అందించండి**
**– ఎమ్మెల్యే బండారు శ్రావణికి వైసీపీ నేతల ఘాటు కౌంటర్**

**నార్పలసెప్టెంబర్ 26మనం న్యూస్ :** శింగనమల నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజల సమస్యలను ఎత్తిచూపితే ప్రభుత్వంపై బురద చల్లుతున్నారంటూ వైసీపీ సమన్వయకర్త సాకే శైలజానాథ్ పై ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ చేసిన వ్యాఖ్యలకు బదులుగా స్థానిక వైసీపీ పార్టీ కార్యాలయంలో వైసీపీ నాయకులు మీడియా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఎమ్మెల్యే అభివృద్ధిపై ప్రశ్నించినప్పుడు పొంతన లేని సమాధానాలు చెప్పడం ఆమె అవివేకానికి నిదర్శనమని మాజీ ఎంపీపీ నాగేశ్వరావు విమర్శించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరు జెడ్ పి టి సి స్థానాలుంటే ఆరు స్థానాలూ గెలుస్తామని నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజానాథ్ ధీమాగా చెప్పడం సినిమా డైలాగో, హీరోయిజమో కాదని, వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంపై ప్రజలలో ఉన్న బలమని, గతంలో వైసీపీ ప్రభుత్వం అందించిన సంక్షేమ పాలనపై ప్రజలకున్న అచంచల విశ్వాసంతో, ప్రజా బలంతోనే ఆ మాట చెప్పామని నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు పట్నం ఫనీంద్ర పేర్కొన్నారు. ప్రజల పక్షాన, రైతన్నలకు తోడుగా నిలబడి ప్రశ్నిస్తే శ్రావణిశ్రీ సమాధానం చెప్పలేక హీరోయిజం, రౌడీజం, ఆ ఇజం ఈ ఇజం అంటూ మాటలు మాట్లాడటం విడ్డూరమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజలకు ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని ధ్వజమెత్తారు. గ్రామాల్లో రోడ్లు, తాగునీరు, సాగునీటి సమస్యలతో రైతులు, ప్రజలు అల్లాడుతుంటే,



నియోజకవర్గంలో ఏ అభివృద్ధిని చూసి ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని నమ్ముతారనేది ఎమ్మెల్యే శ్రావణి శ్రీ ఆత్మ పరిశీలన చేసుకోవాలన్నారు. అసత్యాలు ప్రచారం చేస్తూ కాలం వెల్లదీస్తున్నది కూటమి నాయకులే తప్ప వైసీపీ కాదని మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్ తేల్చిచెప్పారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే శ్రావణి శ్రీ మైకుల ముందు మాట్లాడటం మాని రైతులకు కాలువ నీరు అందించి, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని హితవు పలికారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి మోసపూరిత పాలనకు శింగనమల నియోజకవర్గ ప్రజలు ఓటుతో గట్టి బుద్ధి చెప్పడం ఖాయమని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు పట్నం ఫణీంద్ర, మండల పరిశీలకులు వెంకటనారాయణ రెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ప్రభుదాస్, పంచాయతీ అధ్యక్షుడు నారాయణరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, రమణ, శివారెడ్డి, రంగారెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 131జయంతి వేడుకలు

**పాల్గొన్న నియోజకవర్గ రజక సాధికారిత కమిటీ అధ్యక్షులు మీరాసి**

**కదిరి, సెప్టెంబర్26,మనంన్యూస్,:–** కదిరి పట్టణంలోని , స్థానిక ఎన్జీవో హోమ్ నందు ఆంధ్రప్రదేశ్ రజక అభివృద్ధి సమస్త ఆధ్వర్యంలో శనివారం చాకలి ఐలమ్మ 131 జయంతి సందర్భంగా ఈ కార్యక్రమము రజక అభివృద్ధి సంస్థ జిల్లా కార్యదర్శి సాయి శీనా అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రజక అభివృద్ధి సంస్థ రాష్ట్ర నాయకులు కమ్మన్న. వేమ నారాయణ. ఆమె చిత్రపటానికి పూల హారం వేసిన జోహార్లు అర్పిస్తూ ఈ కార్యక్రమంలో బహుజన రజక సంఘ నాయకులు మాట్లాడుతూ:– చిట్యాల ఐలమ్మ తెలంగాణ సాయుధ రైతాంగం కోసం పోరాడిన వీర వనిత ఐలమ్మ జీవితం ఒక విప్లవాత్మకమైనటువంటి గొప్ప స్ఫూర్తి ఆమె బహుజన మహిళల్లో గొప్ప మహిళ పోరాట యోధురాలుగా మనమందరం గుర్తుపెట్టుకోవాల్సిన టువంటి అవసరం ఉన్నది భూమి నాది భూమి మీద వచ్చే పంట నాదే అనే నినాదంతో పోరాటం చేసిన గొప్ప వనిత మేము పండించే పంట మీద కప్పం కట్టమని అడిగేది ఎవరివి అని. రజాకార్ల మీద పోరాడిన వీర వనిత ఈమె స్ఫూర్తిదాయకాన్ని భావితరాలు గుర్తుంచుకోవాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉన్నది అని అన్నారు ఈ కార్యక్రమంలో ఏపీ రజక అభివృద్ధి సంస్థ సత్యసాయి జిల్లా



అధ్యక్షులు సాయి శ్రీనివాసులు. ఆంధ్రప్రదేశ్ రజక సాధికార కమిటీ అధ్యక్షులు కమ్మన్న. మీ రాశి వేమనారాయణ . తలుపుల నారాయణ..బీఎస్పీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గోవిందు. బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి చింత నాగరాజు. బహుజన ప్రజా పరిరక్షణ సేవా స మితి అధ్యక్షులు హరిప్రసాద్ బహుజన్. బీసీ ఉద్యోగుల సంఘం నాయకులు రామచంద్ర జన సేన పార్టీ నాయకులు ఎస్ ఇర్ఫాన్. ఏపీ రజక అభివృద్ధి సంస్థ నాయకులు చిలమత్తూరు శ్రీరాములు. జిల్లా కార్యదర్శి లింగార్జున వేముల శంకర, వెంకటేష్, శ్రీనివాసులు, ముతాల వెంకటేష్, పుట్టపర్తి నాగరాజు, తనకంటి శంకర,బీసీ నాయకులు జగదీష్. తదితర నాయకులు నాయకులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల ఆరోగ్యానికి భరోసా.. పుట్టపర్తిలో ఉచిత మెగా వైద్య శిబిరం

**– 456 మందికి వైద్య పరీక్షలు..**
**– 110 మందికి ప్రత్యేక క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 26 మనం న్యూస్:** ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే క్రమంలో నిత్యం ఉరుకులు పరుగులతో విధులు నిర్వహించే జర్నలిస్టుల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులకు ఒకే వేదికపై వివిధ వైద్య విభాగాల్లో ఉచితంగా పరీక్షలు, వైద్య సేవలు అందించేందుకు పుట్టపర్తిలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సాయి ఆరామం ఫంక్షన్ హాల్లో శనివారం నిర్వహించిన ఈ శిబిరంలో జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు కలిపి 456 మంది ఉచిత వైద్య సేవలను పొందారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ ఆదేశాల మేరకు ఈ మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. బెంగళూరులోని వైదేహి ఆసుపత్రి, తిరుపతిలోని ఎస్వీఐఎంఎస్, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ప్రజ్ఞా క్యాన్సర్ ఇన్స్టిట్యూట్, ఐఎంఏ రాష్ట్ర సంఘం, ఏపీఎన్ఏ డాక్టర్స్ అసోసియేషన్‌కు చెందిన వైద్య నిపుణులు శిబిరంలో పాల్గొని సేవలు అందించారు. శిబిరంలో సాధారణ వైద్యం, రక్త తదితర ప్రయోగశాల పరీక్షలతో పాటు గుండె విద్యుత్ పరీక్ష, గుండె పనితీరును తెలుసుకునే పరీక్ష, కంటి, దంత, చర్మ, నరాల, ఎముకలు, శ్వాసకోశ తదితర వైద్య





విభాగాల్లో ప్రత్యేక పరీక్షలు నిర్వహించారు. వైద్యుల బృందాలు ప్రతి ఒక్కరిని పరీక్షించి అవసరమైన వారికి మందులు అందించడంతో పాటు తదుపరి చికిత్సకు సంబంధించిన సూచనలు ఇచ్చారు. క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించేందుకు శిబిరంలో ప్రత్యేకంగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. మొత్తం 110 మందికి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయడం ద్వారా ముందస్తు గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించారు. వృత్తిపరమైన ఒత్తిడి, బిజీ జీవనశైలి కారణంగా జర్నలిస్టులు చాలాసార్లు తమ ఆరోగ్యంపై తగినంత శ్రద్ధ చూపలేకపోతున్నారని, అలాంటి వారు నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్య సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డీఎంహెచ్ఓ ఫైరోజా బేగం, డీసీహెచ్ఎస్ కాంతి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, వివిధ ఆసుపత్రులకు చెందిన వైద్య నిపుణులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, జర్నలిస్టులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



### 11వ రోజు బిక్షాటన చేసి

# వినూత్న నిరసన చేపట్టిన వీఆర్ఏ లు

**గుత్తి సెప్టెంబర్ 26 (మనం న్యూస్ ):** గుత్తి పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ఎదుట వీఆర్ఏలు శనివారం 11వ రోజు భిక్షాటన చేసి వినూత్న నిరసన చేపట్టారు. వీఆర్ఏ సంఘం అధ్యక్షుడు సుధాకర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు సెప్టెంబర్ 16 నుండి ఆంధ్రప్రదేశ్ లోని అందరు గ్రామ రెవెన్యూ సహాయకులు వారి వారి మండలాలలోని తహశీల్దారు కార్యాలయాల వద్ద సహాయ నిరాకరణ ఉద్యమం నేడు 11వ రోజు నిర్వహిస్తున్నాము మేము ఈ యొక్క సహాయ నిరాకరణ ఉద్యమం చేయుచున్నాము కొన్ని సంవత్సరాలుగా మాకు చాలీచాలని జీతాలు ఇస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నది ఇక భరించలేక మేము ఈ ఉద్యమాన్ని చేపట్టినము 11 రోజులైనా ఈ ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవడం లేదు అందువల్ల ఈరోజు మేము బిక్షాటన చేసినామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు పెద్దన్న, మండలాల సీనియర్లు మరియు జూనియర్లు పాల్గొన్నారు.

# దళితులపై దాడులను నిరసిస్తూ 28న బీఎస్పీ ఆందోళన



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 26:** శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రంలో ఈనెల 28న బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) ఆధ్వర్యంలో నిర్వహించనున్న నిరసన కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలిరావాలని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు పిలుపునిచ్చారు. హిందూపురం ఆబాద్‌పేటలోని బీఎస్పీ కార్యాలయంలో 'దళితుల మారణకాండ' పేరుతో రూపొందించిన గోడపత్రికలను నాయకులు విడుదల చేశారు.

ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.. రాష్ట్రంలో దళితులపై జరుగుతున్న దాడులు, హత్యలను నిరసిస్తూ బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు బందెల గౌతమ్‌కుమార్ పిలుపు మేరకు ఈనెల 28న అన్ని జిల్లా కలెక్టరేట్ల వద్ద నిరసన సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో దళితుల హత్యలపై కూటమి ప్రభుత్వంపై చార్జిషీట్ వేయాలని డిమాండ్ చేశారు.

కారం చెడు, చుండూరు ఘటనలను ప్రస్తావిస్తూ దళితులపై జరుగుతున్న దాడులను ఖండించాలని కోరారు. దళితులు, బహుజనులు ఐక్యంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధించాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సూచించిన రాజ్యాధికారం సాధన దిశగా బహుజనులు ఆలోచించాలని పిలుపునిచ్చారు.

దళితులపై జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలు, హత్యలను నిరసిస్తూ బీఎస్పీ చేపడుతున్న ఉద్యమంలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో బీఎస్పీ నాయకులు గంగప్ప, ఎస్ఆర్‌పల్లి శ్రీనివాసులు, గంగాధరప్ప, రామాంజినప్ప, హసేన్, పెద్దన్న, అల్లాబకాష్, శ్రీనివాసులు, భాష తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్పమ్మ గిరి ప్రదక్షిణను దేశంలోనే ప్రత్యేకంగా తీర్చిదిద్దుదాం

**- కళ్యాణదుర్గం శాసన సభ్యులు, అమిలినేని, సురేంద్రబాబు.**
**-ఘనంగా 11వ హరిత గిరి ప్రదక్షిణ కార్యక్రమం ప్రారంభం.**
**-పదేళ్లు అందరం సమిష్టిగా కష్టపడితే నియోజకవర్గం అభివృద్ధి సాధ్యం.**
**-మొక్కలు నాటితేనే మానవ మానుగడ సాధ్యం**







**కుందుర్పి సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** దేశంలోని తమిళనాడు అరుణాచలేశ్వరుడు గిరి ప్రదక్షిణ తరహాలోనే ఆంధ్రా అరుణాచలంగా పేరొందిన గిరిపై స్వయంభువుగా వెలసిన కుందుర్పమ్మ దేవి శివపురి లింగోద్భవం రూపంలో వెలసిన గిరి ప్రదక్షిణను గ్రామస్థులు, గ్రామ పెద్దలు, ప్రకృతి ప్రేమికులు, పర్యావరణ పరిరక్షకుల సహకారంతో మరింత అభివృద్ధి చేసి దేశంలోనే ప్రత్యేక గుర్తింపు తీసుకొని రావాలని కళ్యాణదుర్గం , కూటమి శాసన సభ్యులు, అమిలినేని సురేంద్రబాబు పిలుపునిచ్చారు. శనివారం కుందుర్పిలో వెలసిన కుందుర్పమ్మ , పురాతన శివపురము వద్ద పౌర్ణమి సందర్భంగా నిర్వహించిన 11వ , హరిత గిరి ప్రదక్షిణ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే అమిలినేని, సురేంద్రబాబు చేతులు మిదుగా జ్యోతి ప్రజ్వలన చేసి ఆకుపచ్చ జెండాను ఊపి గిరిప్రదక్షిణ కార్యక్రమంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు రేంజ్ హోంగార్డ్స్ ఎస్పీ హనుమంతు, ప్రకృతి ప్రేమికుడు, భాస్కర్ నాయుడు, స్వచ్ఛంద ట్రస్ట్ నిర్వాహకులు, పర్యావరణ ప్రేమికుడు , గాయకుడు, లెనిన్ బాబు, ఎన్నారై డాక్టర్, మాధవి, గిరి ప్రదక్షిణ కమిటీ సభ్యులు,ముఖ్య అతిథులుగా ప్రముఖులు గ్రామస్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు ఎమ్మెల్యే ,ఎస్పీ, పర్యావరణ ప్రేమ భాస్కర్ లు మాట్లాడారు. కుందుర్పి గిరిని భవిష్యత్తులో గొప్ప పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాతామన్నారు. గిరి ప్రదక్షణకు మౌలిక వసతులతో పాటు, గిరి ప్రదక్షిణ కమిటీ సభ్యులతో గిరి ప్రదక్షణ రోడ్డు 4 కిలోమీటర్ల వైశాల్యాన్ని విషయాన్ని చర్చించి అభివృద్ధికి కృషి చేద్దామన్నారు. కుందుర్పి గ్రామంలో శివాలయాలు, అమ్మవారి ఆలయాలు వెలిసాయన్నారు. ఈ ఆలయాలలో నిత్యం పూజారులచే పూజలు చేయడంతో ఇక్కడ భక్తి భావం ప్రజలలో అధికంగా ఉందన్నారు. సమాజంలో చెట్లు అనేవి ప్రతి ఒక్కరికి చాలా అత్యవసరమని, చెట్లను ప్రతి ఒక్కరు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. మనం చెట్లను పెంచి సంరక్షిస్తే ఆ చెట్లు మనల్ని ప్రకృతి పరిరక్షిస్తుందన్నారు. మొక్కలను ప్రతి ఒక్కరు వేల మెక్కలను నాటి నీరు పోసినారు. రాబోయే మూడు లేదా నాలుగు ఏళ్లలో ఏపీ రాష్ట్రంలోనే కళ్యాణదుర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. పాఠశాలలు, రోడ్లు, పరిశ్రమలతో పాటు బీటీపీ సమాంతర కాలువ పూర్తి చేసి కళ్యాణదుర్గానికి నీళ్లతో తీసుకొచ్చి సస్యశ్యామలం చేస్తామన్నారు. హరిత గిరి ప్రదర్శన 4 కిలోమీటర్లు వైశాల్యం చుట్టూ ప్రదక్షణలు చేశారు. అంతకుముందు డ్రమ్స్ డప్పు మోజుతో వివిధ దేవాలయాలకు ర్యాలీ ప్రదర్శనతో భక్తాదులు వెళ్లి భక్తి భజన బృందాలచే భజనలు చేసి ,పూజలు చేశారు. అనంతరం చిన్నారి విద్యార్థులతో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను చూపర్లను విశేషంగా అలరించాయి. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్న సంతర్పణ కార్యక్రమాలును గిరి హరిత ప్రదక్షణ కమిటీ సభ్యులు చేపట్టారు.

# వైభవంగా శ్రీ అనంత పద్మనాభస్వామి దేవస్థానములో కల్యాణోత్సవం

**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 26.:** హిందూపురము పట్టణములోని శ్రీ నానెప్ప ఛత్రము యందు భక్తుల పాలిట కొంగు బంగారమై వెలసియున్న అనంత పద్మనాభస్వామి వారి దివ్య సన్నిధిలో శుక్రవారం నుండి శనివారం వరకు విశేషపూజా కార్యక్రమములు భక్తాదులు మరియు దేవస్థానం వారిచే స్వామివారికి కల్యాణో త్సవం, ఉయ్యాలోత్సవం అత్యంత వైభవముగా జరిగాయి. అనం తరం ఉత్సవ విగ్రహాలను పట్టు వస్త్రాలతో అలంకరించి వేదమంత్రాల నడుమ శాస్త్రోక్తంగా కల్యాణోత్సవం చేశారు. ఉయ్యాలోత్సవం, ముత్యపు పుష్పయాగం, కుంకుమార్చన నిర్వహించారు. శనివారము సాయంత్రం 6 గంటలకు వెండిరథముపై నగరోత్సవము జరిగింది. ఆలయ అభివృద్ధి అధికారి నరసింహామూర్తి మాట్లాడుతూ మున్ముందు కూడా అభిషేకమునకు, వ్రతమునకు, ఉద్యాపనలకు, ఇచ్చు దాతలు దేవస్థాన అర్చకులను సంప్రదించాలని కోరారు. కల్యాణోత్సవం అంత్యంత వైభవంగా జరిగినందుకు సంతోషిస్తూన్నామని అర్చకులు నాగరాజు , సాయి ప్రమోద్ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాజ్యలక్ష్మి ఫ్లవర్ డెకొరేటర్స్ - ఫ్యామిలీ నాగరత్నమ్మ - మోహన్ కుమార్, షణ్ముఖ, డా. అశ్విని, అల్లుడు డా. సందీప్, నిత్య తదితర భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





# పోరాట స్ఫూర్తికి ప్రతీక.. వీరనారి చాకలి ఐలమ్మ

**–గోరంట్లలో ఘనంగా 131వ జయంతి వేడుకలు**



**గోరంట్ల, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** అణగారిన వర్గాల హక్కుల కోసం నిర్భయంగా పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పలువురు నాయకులు పేర్కొన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీ, పెత్తందారీ విధానాలకు వ్యతిరేకంగా ధైర్యంగా నిలబడి తన హక్కుల కోసం పోరాడిన ఐలమ్మ బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి సవితమ్మ ఆదేశాల మేరకు గోరంట్ల మండల రజకుల ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వీరనారి చాకలి ఐలమ్మ 131వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ గుత్తా బాలకృష్ణ చౌదరి హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదలు, అణగారిన వర్గాల హక్కుల కోసం ఐలమ్మ చేసిన పోరాటం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని,మహిళలు కూడా సామాజిక అన్యాయాలను ప్రశ్నిస్తూ పోరాట పటిమను ప్రదర్శించగలరని నిరూపించిన ధైర్యశాలి ఐలమ్మ అని కొనియాడారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం ఐలమ్మ చూపిన బాటను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని, ముఖ్యంగా రజక సమాజం అభ్యున్నతికి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వానికి చెందిన ఐదుగురు సభ్యుల కమిటీ ప్రతినిధులు, గోరంట్ల పట్టణ ఆరుగురు సభ్యుల కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, రజక సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విష్ణువర్ధన్ రెడ్డిని కలిసిన గోరంట్ల బీజేపీ నాయకులు

**–పార్టీ బలోపేతం.. క్షేత్రస్థాయిలో కార్యాచరణపై దిశానిర్దేశం**



**గోరంట్ల, సెప్టెంబర్ 26: మనం న్యూస్:** ప్రస్తుత రాజకీయ పరిణామాల నేపథ్యంలో బీజేపీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలపై చురుకైన పాత్ర పోషిస్తూ పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడంపై ఆ పార్టీ నాయకులు దృష్టి సారించారు. రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలు, పార్టీ భవిష్యత్ కార్యాచరణపై నాయకుల మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది. శనివారం కదిరి రూరల్ మండలంలోని తన స్వంత తోటలో ప్రముఖ బీజేపీ నాయకుడు, జాతీయ ఆల్ సెల్స్ సంయుక్త సమన్వయకర్త విష్ణువర్ధన్ రెడ్డిని గోరంట్ల బీజేపీ నాయకులు కలిశారు. కసిరెడ్డిపల్లి మధుసూదన్ రెడ్డితో పాటు శంకర్ రెడ్డి, సుధాకర్, ఈశ్వర్ రెడ్డి, యతీష్ రెడ్డి తదితరులు విష్ణువర్ధన్ రెడ్డితో సమావేశమై ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, పార్టీ కార్యక్రమాలు, గోరంట్లలో పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యేలా కార్యక్రమాలు నిర్వహించడం, రానున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని పటిష్టమైన కార్యాచరణతో ముందుకు సాగడం వంటి అంశాలపై సమావేశంలో ప్రధానంగా చర్చ జరిగినట్లు నాయకులు తెలిపారు.

# ఎన్నికల కమిషనర్ తన పదవికి రాజీనామా చేయాలి



**గుంతకల్లు ,సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** భారత ప్రధాని ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ వెంటనే తన పది రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఓటు చోరీ వ్యవహారానికి బాధ్యత వహిస్తూ కమిషనర్ రాజీనామా చేయాలన్నారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ఎన్నికల కమిషనర్ 13 కోట్ల ఓటర్లను తొలగించడం అది ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఏకపక్ష నిర్ణయాలతో బిజెపి పార్టీకి ఈవీఎంల ద్వారా ఓట్లు చోరీ జరిపారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అలం నవాజ్, జిల్లా జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మాలిక్, పట్టణ అధ్యక్షుడు మహేంద్ర, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి ఖాదర్ వలీ బిసి విభాగం చైర్మన్ గోపాల్, అక్బర్, నరసన్న రామచంద్రస్వామి, మస్తాన్, కిష్టప్ప, ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

# పార్క్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించిన గుమ్మనూరు నారాయణస్వామి

**గుంతకల్లు ,సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** పార్క్ నిర్మించేందుకు పట్టణం రెండో వార్డ్ ఏరియాలో అనువైన స్థలాన్ని టిడిపి మండల ఇన్చార్జ్ నారాయణస్వామి శనివారం పరిశీలించారు. 15వ సంఘం నుంచి కోటి 30 లక్షలతో నూతన పార్క్ ను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరా ం ఆలోచిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.



# చలో విజయవాడకు సచివాలయ ఉద్యోగులకు అనుమతి లేదు

**–ఆదేశాలు ఉల్లంఘిస్తే శాఖాపరమైన.. చట్టపరమైన చర్యలు**
**– జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్... జిల్లా ఎస్పీ సతీష్ కుమార్**



**పుట్టపర్తి, సెప్టెంబర్ 26 మనం న్యూస్ :** అకాల వర్షాలు, వరద పరిస్థితుల నేపథ్యంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా ఈ నెల 27న విజయవాడలో నిర్వహించనున్న 'చలో విజయవాడ' కార్యక్రమానికి స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు వెళ్లేందుకు అనుమతి లేదని జిల్లా కలెక్టర్ ఎం. శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ ఎస్. సతీష్ కుమార్ స్పష్టం చేశారు. సంబంధిత ఉద్యోగులకు ఇప్పటికే ఈ మేరకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో వర్షాలు, వరద పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగులు విధులకు అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని అధికారులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు, ఉన్నతాధికారుల ఆదేశాలను ఉల్లంఘించి అనుమతి లేని కార్యక్రమానికి హాజరయ్యే ఉద్యోగులపై నిబంధనల మేరకు శాఖాపరమైన, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి లేని కార్యక్రమానికి వెళ్లకుండా విధుల్లో కొనసాగాలని కలెక్టర్, ఎస్పీ సూచించారు.

# రైతన్నల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం : బి సురేష్



**గుంతకల్లు, సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రైతుల జీవితాలతో చెలగాటమాడుతుందని రైతులకు గిట్టుబాటు ధర కల్పించకుండా విత్తనాలు మందులను అధిక రేట్లకు విక్రయిస్తుందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ ఆరోపించారు .శనివారం ఆలూరు రోడ్ నీ రామిరెడ్డి కాలనీ లో అఖిలభారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) జాతీయ నాలుగవ మహాసభలు తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో ఈనెల 28 29 30 తేదీలలో వేలాదిమంది రైతులతో నిర్వహించడం జరుగుతున్నది . ఈ సభలు విజయవంతం కావాలని వాల్ పోస్టర్లను విడుదల చేయడం జరిగినది .వాల్ పోస్టర్లను రిలీజ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి బి సురేష్ మాట్లాడుతూ న్యూ డెమోక్రసీ పార్టీకి అనుబంధంగా దేశంలో అనేక రాష్ట్రాలలో రైతాంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నది . నరేంద్ర మోడీ ప్రభుత్వం తన 12 సంవత్సరాల పరిపాలన కాలంలో రైతాంగానికి పంటల గిట్టుబాటు ధరను కల్పించకుండా విత్తనాలు ఎరువులు రసాయనిక మందుల పైన రేట్లను అధికంగా పెంచి రైతులు వాటిని కొనలేని పరిస్థితికి తీసుకురావడం జరుగుతున్నది . దీనివలన వ్యవసాయ రంగం తీవ్రంగా నష్టపోయి రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రావడం జరుగుతున్నది . కార్పొరేట్ కంపెనీలకు 16 లక్షల కోట్ల రూపాయల రుణాలు మాఫీ చేయడం సబ్సిడీలు ఇవ్వడం జరుగుతున్నది . దేశంలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి రైతులు నిరంతరం ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతున్నది . ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా అధ్యక్షుడికి భయపడి దిగుమతుల సుంక న్ని జీరో టారిఫ్ కు అనుకూలంగా సంతకాలు చేయడంతో అమెరికా దేశానికి సంబంధించిన వ్యవసాయ ఉత్పత్తులు దేశంలో దిగుమతి కావడంతో దేశీయ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలోకి వెళ్లడం జరుగుతున్నది . భారత వ్యవసాయ ఉత్పత్తులను అమెరికా దేశానికి ఎగుమతి చేస్తే 50% సుంకాలను అమెరికా అధ్యక్షుడు విధించడం జరుగుతున్నది . దీనిని భారత ప్రభుత్వం వ్యతిరేకించలేని పరిస్థితిలో ఉన్నది .ఎల్ లినో దుర్భిక్షం వలన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ముఖ్యంగా రాయలసీమ జిల్లాలలో తీవ్ర కరువు , పంటలు ఎండిపోవడం రైతాంగం వందల వేల కోట్ల రూపాయలను నష్టపోవడం జరిగినది. కరువు నివారణ చర్యలను చేపట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రవైఫల్యం చెందినది . దీనివలన వ్యవసాయ కూలీలు ఇతర ప్రాంతానికి వలసలు పోవడం జరుగుతున్నది పశువులకు పశుగ్రాసం లేకపోవడంతో లక్షల రూపాయల విలువ చేసే పశువులను వేల రూపాయలు అమ్ముకోవడం జరుగుతున్నది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రైతులను ఆదుకునే విధంగా వలసలను ఆపే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుచున్నాము . ఖమ్మం పట్టణంలో ఏఐకేఎంఎస్ నిర్వహిస్తున్న నాలుగో జాతీయ మహాసభలను విజయవంతం కావాలని పిలుపునిస్తున్నాము .ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ గుంతకల్ డివిజన్ కమిటీ సభ్యులు జిలాన్ సత్తార్ రామాంజనేయులు సభ్యులు రాందాస్ నారాయణ నెట్టప్ప మేరీ తదితరులు పాల్గొనడం జరిగింది .



# పిఎండిఎస్ పశుగ్రాసం పై వ్యవసాయ, పశు సంవర్ధక శాఖ,అనుబంధ శాఖల సమావేశం

**.... ఏవో అన్వేష్ కుమార్**

**శింగనమల సెప్టెంబర్ 26 మనం న్యూస్:** శింగనమల మండల కేంద్రంలోని రైతు సేవా కేంద్రం నందు మండలం లోని వ్యవసాయ, ఉధ్యాన, పశు పోషక శాఖల సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో మండలం లో సాగు అయినా పంటల వివరాలు, పశు గ్రాసం ఆవస్యకత, లభ్యత కార్యాచరణ ప్రణాళికల తయారీ పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. మండలం లో ప్రతి సర్వే నెంబర్ లో పంట లు సాగు అయ్యేలా వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది చర్యలు తీసుకోవాలని, పి ఎం డి ఎస్ విధానం లో సాగు పై ప్రతి రైతుకు అవగాహన కలుగ చేయాలనీ, అర్ధ చంద్రాకార ట్రెంచుల తవ్వకాలు ఉపాధి హామీ సిబ్బంది ద్వారా చేయించేలా పొలాల గుర్తింపు చేపట్టి తద్వారా వర్షం నీరు భూమిలోకి ఇంకెలా చర్యలు తీసుకోవాలని, చీని దానిమ్మ వంటి తోటలలో పీఎండిఎస్ ద్వారా కూరగాయలు, ఇతర స్వల్ప కాలిక పంటలను సాగు చేసుకొనేలా రైతులను అవగాహనా కల్పించాలని సిబ్బందికి శిక్షణ ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వ్యవసాయ అధికారి అన్వేష్ కుమార్, పశు సంవర్ధక శాఖ డాక్టర్ ఆంజనేయులు ఎఫ్ఎం టి రామచంద్ర విహెచ్ఎలు వెటర్నరీ సిబ్బంది ఏపీ సిఎన్ఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయండి

**మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి**



**గుంతకల్లు, సెప్టెంబర్ 27 మనం న్యూస్ :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఎంపీటీసీలు, సర్పంచుల పదవి ముగిసిన సందర్భంగా వై వెంకట్రామిరెడ్డి వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోయే స్థానిక ఎన్నికలు వైసిపి జెండా ఎగరవేసేందుకు ప్రతి నాయకుడు కార్యకర్త కృషి చేయాలన్నారు. కష్టపడే వారికి పార్టీలో ఎప్పటికీ అవకాశాలు ఉంటాయి అన్నారు. గతంలో పార్టీలో ఉన్న కొందరు వలస వెళ్లిపోయారని ఇప్పుడు స్వచ్ఛమైన గంగాజలం వంటి వారు మాత్రమే పార్టీలు ఉన్నారన్నారు. రాబోయే స్థానిక ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గుంతకల్ నియోజకవర్గం పరిధిలోని గుంతకల్లు గుత్తి పామిడి సంబంధించిన సర్పంచులు ,ఎంపీటీసీలను ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎక్సైజ్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ



**హిందూపురం (మనం న్యూస్) సెప్టెంబర్ 26 :** అనంతపురం జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ఎస్.కె.డి.వి. ప్రసాద్, శ్రీ సత్య సాయి జిల్లా ఎక్సైజ్ అధికారి బి.నరసింహులు స్థానిక ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో రెన్యువల్ కాని మూడు (03) మద్యం దుకాణాలకు దరఖాస్తులు ఆహ్వానించడమైనదని అలాగే హిందూపురం ఎక్సైజ్ స్టేషన్ నందు టెండర్ బాక్స్ ను పరిశీలించి సదరు గజిట్ నెంబర్ 50 - హిందూపురం మున్సిపాలిటీ, 56 - చిలమత్తూరు మండలం మరియు 58 - పరిగి మండలం నందు మొత్తం -03 మద్యం దుకాణాలకు అక్టోబర్ నెల 1 వరకు జిల్లా గజిట్ నోటిఫికేషన్ ఇవ్వడమైనదని హిందూపురం ఎక్సైజ్ సీఐ ఎన్. లక్ష్మి దుర్గయ్య పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న వారు ప్రత్యక్షంగా ఎక్సైజ్ స్టేషన్ నందు, లేదా ఆన్ లైన్ ద్వారా గాని దరఖాస్తు చేయనుకోగలరని ఒక్కొక్క మద్యం దుకాణమునకు నాలుగు కంటే ఎక్కువ దరఖాస్తులు వచ్చిన మద్యం దుకాణమునకు అక్టోబర్ 05న జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా, పుట్టపర్తి, శ్రీ సత్యసాయి జిల్లా నందు లక్కీ డ్రా తీయబడునని పేర్కొన్నారు. ఇక హిందూపురం పరిధిలోని అన్ని మద్యం దుకాణాలకు లైసెన్స్ కలిగి ఉండేటట్లు చూడవలసిన బాధ్యతపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలని నియోజక వర్గం ప్రజలు కోరుకున్నారు. ఇందుకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు.

## అంగరంగ వైభవంగా ముస్తాబవుతున్న తిమ్మమ్మ మర్రిమాను

**- ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్న ప్రఖ్యాత తిమ్మమ్మ అస్థానం**
**- ఎర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్**



**కదిరి, సెప్టెంబర్26మనంన్యూస్:** -ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన తిమ్మమ్మ మర్రిమాను వద్ద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, సత్యసాయి జిల్లా కేంద్రంగా అధికారికంగా నిర్వహిస్తున్న ప్రపంచ పర్యాటక దినోత్సవం--2026 వేడుకలకు ఏర్పాట్లు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు తిమ్మమ్మ మర్రిమాను ప్రాంగణాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు. ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందిన సహజ వృక్ష సంపదగా గుర్తింపు పొందిన తిమ్మమ్మ మర్రిమాను విశిష్టతను ప్రపంచానికి చాటిచెప్పేలా వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. సందర్శకులు, పర్యాటకులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పార్కింగ్, విద్యుత్, తాగునీరు, భద్రత, వేదిక, అలంకరణ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. తిమ్మమ్మ మర్రిమాను మన ప్రాంతానికి గర్వకారణం మాత్రమే కాకుండా, ప్రపంచ పర్యాటకులను ఆకర్షించే అద్భుత పర్యాటక కేంద్రంగా మరింత అభివృద్ధి చెందేలా ఈ కార్యక్రమం దోహదపడనుంది.ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను విజయవంతం చేసేందుకు ప్రజలు, పర్యాటకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.



## టీడీపీ నాయకురాలు లక్ష్మమ్మ కు కన్నీటి వీడ్కోలు

**-ఘన నివాళులర్పించిన టీడీపీ నాయకులు**



**కుందుర్పి సెప్టెంబర్ 26 నం న్యూస్ :** మండలంలోని కలిగులిమి గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు బోయ,జగన్ వారి మాతృమూర్తి ,బి,లక్ష్మమ్మ ( 60) నిన్నటి రోజు శుక్రవారం అనారోగ్య కారణాలవళ్ళ మృతి చెందారు. స్థానిక శాసనసభ్యులు , అమిలినేని, సురేంద్రబాబు ఆదేశాల మేరకు శనివారం, ఉదయం, టీడీపీ నాయకులు కలిగులిమి గ్రామానికి చేరుకొని, లక్ష్మమ్మ వారి బౌతికకాయంపైన పూలమాలలు సమర్పించి, ఘన నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, జంబుగుంపల, కెంచంపల్లి, కొలిమిపాళ్యం, అప్పాజీపాళ్యం, కలిగులిమి గ్రామాల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైసీపీని వీడి టీడీపీలో చేరిన 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు

**- కండువా కప్పి సాధరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే కందికుంట**




**కదిరి, సెప్టెంబర్ 26మనంన్యూస్ :** కదిరి పట్టణం ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ కార్యాలయంలో 23వ వార్డుకు చెందిన 20 ముస్లిం మైనార్టీ కుటుంబాలు వైసీపీ పార్టీని వీడి, కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ సమక్షంలో శనివారం తెలుగుదేశం పార్టీలో చేరారు. కటిక షేక్ హస్నూ ఆధ్వర్యంలో టీడీపీలో చేరిన బాబా, రఫీక్, షాజహాన్, నౌషాద్, పీరా, రియాజ్, మస్తాన్, అషరఫ్ అలీ, భాష, ఇమ్రాన్, మహాభాష తదితరులను ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారు కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై టీడీపీలో చేరుతున్నట్లు తెలిపారు. ముస్లిం మైనార్టీల సంక్షేమం, అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం అందిస్తున్న ప్రాధాన్యతను వారు స్వాగతించారు. కదిరి నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలను కలుపుకొని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు సాగుతున్నామని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు.



### ఖాద్రీశుని దర్శనార్థం విచ్చేసిన
## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు

**కదిరి, సెప్టెంబర్26మనంన్యూస్:** ఖాద్రీ లక్ష్మీనరసింహ స్వామి వారిని దర్శించుకొన్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ సురేష్ రెడ్డి, న్యామూర్తి జస్టిస్ గురురంజన్, న్యాయమూర్తి జస్టిస్ బానుమతిను ఆలయ తూర్పు రాజగోపురము ముందు పూర్ణకుంభం స్వాగతముతో అర్చకులు పలకడమైనది. ఆలయ ప్రదక్షణ చేసినంతరము స్వామి, అమ్మ వార్ల ఆలయములో ప్రత్యేక పూజ జరిపించడమైనది. దర్శనము అనంతరము స్వామి వారి చిత్ర పట్టము, శేషవస్త్రములతో పాటు ప్రసాదములను సమర్పించడమైనది.ఈ కార్యక్రమంలో ఆలయ కమిషనర్ వెండిదండి శ్రీనివాసులురెడ్డి, ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు




**అమడగూరు సెప్టెంబర్ 26. మనంన్యూస్ :** మండల పరిధిలోని చినపానపల్లి, ఆకులవారిపల్లి, అమడగూరు సెక్టార్ లోని అంగన్వాడీ కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు గర్భిణీలు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు తల్లిపాలు ఇవ్వడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తల్లిపాలు శిశువుకు సంపూర్ణ పోషకాహారమని, ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించడం వల్ల శిశువుకు రోగనిరోధక శక్తి పెరుగుతుందని, ఎదుగుదల బాగుంటుందని తెలిపారు. అలాగే తల్లులకు పౌష్టికాహారం, పరిశుభ్రత, ఆరోగ్యంపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ, కార్యకర్తలు, స్వాతి,స్వర్ణ అరుణమ్మ,ప్రమీల,ఆయాలు, ఆశా వర్కర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## చీకటిమానిపల్లిలో ఘనంగా అంగన్వాడీ ఉత్సవం

**- పాల్గొన్న టీడీపీ నేతలు, గ్రామ ప్రజలు, మహిళలు**



**తనకల్లు, సెప్టెంబర్26మనంన్యూస్:** మండలంలోని చీకటిమనిపల్లి అంగన్వాడీ కార్యాలయంలో అంగన్వాడీ సూపర్వైసర్ లక్ష్మీదేవమ్మ అధ్యక్షతన సేవ సంకల్ప్ అభియాన్ ఉత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ తొట్లి రెడ్డిశేఖర్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు బడా కోటిరెడ్డి, అమర్ నాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సూపర్వైసర్ మాట్లాడుతూ సెప్టెంబర్ 9నుండి అక్టోబర్ 8వరకు అంగన్వాడీ కేంద్రాలలో ప్రజలకు అవగాహన కార్యక్రమాలు చెప్పటామని,ఆరోగ్యకరమైన ఆంధ్రప్రదేశ్ -అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ లక్ష్యంతో పిల్లలకు ఆరోగ్య విషయాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రతి అంగన్వాడీ కేంద్రాలులో తెలిపామని, ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం గ్రామ అంగన్వాడీ ఉద్యోగులకు పూల మాలలతో సత్కారము చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8న దళిత గిరిజనలుకు ప్రత్యక గ్రీవెన్స్ కార్యక్రమం

**- ఎస్సి,ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యులు చెరుకూరి గంగులయ్య**



**తనకళ్ళు, సెప్టెంబర్26మనంన్యూస్:** దళిత ,గిరిజన,ప్రజలుకు అక్టోబర్ 8 వ తేదీ అనగా రేపు నెల 8వ తేదీ దళిత గిరిజనులకు మాత్రమే ప్రత్యేక గ్రీవెన్స్ ఉంటుంది. కనుక మీ మి దీర్ఘకాలికశీగా,పరిష్కారం కాని సమస్యల నుండి,,ఇప్పటి సమస్యల వరకు అర్జీలతోపాటు ఆ సమస్యకు సంబంధిత మీ దగ్గర ఉన్న ప్రూఫ్ డాక్యుమెంట్స్ తీసుకుని వచ్చి జిల్లాకలెక్టర్ కి ఇవ్వగలరని మనవి చేస్తున్నాము. ముందుగా ఎందుకు చెప్పుతున్నామంటే సమస్యకు సంబంధిత డాక్యుమెంట్లు అన్నీ సేకరించుకోవాలి కదా! అను ఉద్దేశంతో తెలియజేస్తున్నాము కనుక అందరూ నిరుత్సాహపడకుండా ఓపికతో తీసుకునిరండి, కచ్చితంగా పరిష్కార మార్గం ఉంటుంది అని ఎస్టీ, ఎస్సివిజిలెన్స్ కమిటీ సభ్యులు చెరుకురి గంగులయ్య ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.